RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676



Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal



రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676



సంపుటి : 28 ‖ సంచిక :63 ‖ హైదరాబాద్ ‖ బుధవారం, మార్చి 19, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12


## దీర్ఘకాలిక సమస్యకు

# పరిష్కారం దిశగా..

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం
- మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారు
- తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏక సభ్య కమిషన్
- ఎస్సీలో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు
- మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు



హైదరాబాద్

దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పాటు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కువ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో .




## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు

# 'సుప్రీం' నోటీసులు!

- కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.
- కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్
- స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు

# ఇదేమి ప్రభుత్వం



- కృష్ణన్ అవర్ లేకుండా అసెంబ్లీనా
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుంది
- ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది
- బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది
- సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు.



## ఓటర్ ఐడీతో

# ఆధార్ లింక్

- సీఈసీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి కీలక భేటీ!
- ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది
- ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి.
- దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్స్ సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ

## బీసీ సంఘాలు

# అలా చేయొద్దు

- ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయి
- ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారు
- దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోంది
- ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దే
- 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం
- రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత
- బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని
- భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు
- రేవంత్ కీలక సూచన



హైదరాబాద్

పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు -

# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

- జాబితాలో దక్షిణాది నగరాలు..!
- గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది
- ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది
- ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గింది
- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక



# ప్రధానికి, రైల్వే మంత్రికి రేవంత్ లెటర్

- బీసీలకు విద్య, ఉద్యో, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చే బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది
- దీన్ని కేంద్రం ఆమోదిస్తే తప్ప రిజర్వేషన్ అమలు చేయడం సరికాదు
- తెలంగాణ నుంచి వచ్చే అఖిలక్షం కలిసేందుకు సమయం ఇవ్వాలని ప్రధానమంత్రికి లేఖ
- బీసీ రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు అపాయింట్ ఇవ్వాలని అందులో విజ్ఞప్తి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కూడా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ





హైదరాబాద్

తెలంగాణ శాస సభ బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును ఆమోదించింది. ఈ ఇష్యూను ఇప్పుడు దీన్ని కేంద్రం కోర్టులో వేసిన రేవంత్ సర్కారు దానిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందుకే ఈ అంశంపై ప్రధానమంత్రి మోదీకి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. బీసీలకు విద్య, ఉద్యో, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చే బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. దీన్ని కేంద్రం ఆమోదిస్తే తప్ప రిజర్వేషన్ అమలు చేయడం సరికాదు. అందుకే ఈ ఇష్యూలో కేంద్రం వద్దకు అఖిలపక్షం తీసుకెళ్లాలని నిర్ణయించారు. తెలంగాణ నుంచి వచ్చే అఖిలక్షం కలిసేందుకు సమయం ఇవ్వాలని ప్రధానమంత్రికి లేఖ రాశారు రేవంత్ రెడ్డి. బీసీ రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు అపాయింట్ ఇవ్వాలని అందులో విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ ప్రకారం ఉన్న రిజర్వేషన్‌లో 50% మించి ఉండకూడదు. ఇప్పుడు తెలంగాణ ఆమోదించిన బిల్లు చట్టం కావాలంటే పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరం ఉంటుంది. అందుకే దీనిపై -


# సంపాదకీయం

## తప్పుడు సమాచారంతో ముప్పు

ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. చెడుకు వాడుకుంటే ఆ ఫలితాలన్నే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు, సమాజ ప్రగతి, సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో మానసిక దృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత. కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో నిజం చెప్పులేసుకోక ముందే- ఫేక్ న్యూస్ ప్రపంచాన్నే చుట్టేస్తుంది. అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చెలాయిస్తుంది. భారత్‌లో అసత్య ప్రచారం డీప్ ఫేక్ వీడియోల (ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమమేధతో వ్యాప్తిచేయడం) సమస్య తీవ్రమవుతోంది. ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెడితే అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారంటూ! రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతిపాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో, ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్ని కించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలికచేసి చూపడం, మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి. వ్యక్తుల సమూహమే సమాజం. వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరు సమాజం ప్రగతి వైపు ప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనం అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం. ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఎఐ డీప్‌ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్‌తో ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు. సమాజాన్ని వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి. అసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్‌బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళ్తుంది. వార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్నవి నియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21% మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు. తప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది. వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు పంపుతున్నారు స్పష్టంగా వెల్లడికాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్‌దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా లో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను, ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు, మాన్యులు, సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లిపోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే.. టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం. టెక్నాలజీని మంచికోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు. ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమష్టి కృషి ఎంతో అవసరం. సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి, ప్రజలు కూడా సమష్టి బాధ్యతతో వ్యవహరించాలి. అసత్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి. సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు

నంబూద్రిపాద్ భారతీయ కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సి వాద సూత్ర బద్ధు డు, విప్లవవాది, రచయిత, చరిత్ర కారుడు. మార్క్సి వాద కమ్యూని స్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియా శీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందు చూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణ లను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రా లలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు. ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహు ముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శ కులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావితరాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్ర పతి కెఆర్ నారాయణన్ అభివర్ణించి నట్లుగా 20వ శతాబ్దపు మహోన్నత వ్యక్తి. ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధి కెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 %-% 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్ మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచు కున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహ చర్యంతో స్వాతం త్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు. 1931 లో కాలేజీని వదిలి స్వాతం త్ర్య పోరాటంలో చేరారు. సత్యా గ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. కేరళలో



కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్య మం అభివృద్ధికి పునాదులు వేశా రు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939-42 మరియు 1948-50 మధ్య అజ్ఞాతం లోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు.

డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పనిచేశారు. 1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నిక లలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థి తుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 1960-64, తిరిగి 1970-77 కాలం లో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహ రించారు. 1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూ ద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు. 1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు. 1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహిం చారు. అన్ని వామపక్ష, ప్రజాస్వా మ్య, లౌకిక శక్తులను సమీకరిం చడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది. ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంత కర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం - లెనినిజం అన్వయించడంతో పాటు భారతీయ విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది. భూమి సంబంధాలు, కేరళ, సమా జం, రాజకీయాలు, మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనల తో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావ వంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి. విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరి చితుడే.



రామ కిష్టయ్య సంగన భట్ల...

ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గుఱించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు. నంబూద్రిపాద్ 1998 మార్చి 19 న మరణించారు.

# దివ్యాంగులకు చేయూత మానవ ధర్మం



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 3వ ఆదివారం నిర్వహించడం ఆనవాయితీగా ఉండేది. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవంను జరుపుకునేవారు. గతంలో యుద్ధాలలో వికలాంగులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారము నాడు వికలాంగుల దినోత్సవము జరుపుకునేవారు. దానిని ఐక్యరాజ్య సమితిలో ఆమోదించి అన్ని రకాలుగా వికలాంగులైన వారందరు ప్రపంచ యావత్తు ఈ వేడుకలను నిర్వహించు కోవాలని ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారాన్ని "ప్రపంచ వికలాంగుల దినోత్సవము"గా ప్రకటించ బడినది. అలాగే 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరముగా ఐక్యరాజ్య సమితి ప్రకటించటం, ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది. అలాగే, 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది. ఎన్నో వర్గాల వారికి అనగా కార్మికులకు మేడే - మే 1వ తేదీన, పిల్లలకు చిల్డ్రన్ స్డే నవంబర్ 14వ తేదీన, మహిళలకు ఉమెన్స్ డే మార్చి 8వ తేదీన చివరకు ప్రేమికులకు వాలెంటైన్స్ డే ఫిబ్రవరి 14వ తేదీన ఇలా ప్రతిదానికి ఒక నిర్దిష్టమైన తేది ఉంటే వికలాంగులకు మాత్రం నిర్దిష్టమైన తేదీ లేకుండేది. మార్చి 3వ ఆదివారం "ప్రపంచ వికలాంగుల దినోత్సవము" జరుపడం వలన ప్రతి సంవత్సరము ఏదో ఒక తేదీన రావడం వలన ఫలాన తేది నాడు వికలాంగుల దినోత్సవము అని గుర్తించ లేకపోవడం జరిగినది. ఈ విషయమై 1994వ సంవత్సరము మొదటిలోనే ఐక్యరాజ్య సమితిలో మరొక పర్యాయం చర్చించి మార్చి 3వ ఆదివారం నాడు జరుపుతున్న "ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని" 1994 నుండి డిసెంబర్ 3వ తేదీనాడు "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవముగా" జరపాలని ప్రకటించ బడినది. ఆ నాటి నుండి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరము డిసెంబర్ 3వ తేదీనాడు యావత్తు ప్రపంచములో నిర్వహించ బడుచున్నవి. 1995 వికలాంగుల హక్కుల చట్టం వచ్చినప్పటి నుండి వికలాంగుల సంక్షేమము మరియు అభివృద్ధి కై పలు పథకాలు ప్రవేశ పెట్టబడినవి. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1981లో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఏర్పాటు చేయడం, తరువాత 1983లో వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవానికి ఆంగ్ల భాషలో హ్యాండి క్యాప్ డ్, డిజేబుల్డ్, ఫిసికల్లీ ఛాలెంజ్డ్ అని రక రకాల పదాలు వాడుతున్నా, తెలుగులో అంగవికలులను "వికలాంగులు" కాకుండా "దివ్యాంగులు"గా పేర్కొనడం సమంజసంగా భావించి, సాధ్యమైనంత వరకూ వికలాంగులు అనే పదం వాడుక భాషలో తీసేసి, అలాగే దివ్యాంగులు పదమే వాడుతున్నారు. సమాజంలోని దివ్యాంగుల పట్ల స్వాభావిక గౌరవం, వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి, వివక్షత లేని సమాజం, అవకాశాల సమానత్వం, అవరోధ రహిత వాతావరణం నిర్మాణం కొరకు, దివ్యాంగుల హక్కులకు కలుగ జేయడానికి కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించింది. దీన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడానికి గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల నియమాలు 2018లో రూపొందించారు. ఈ చట్టంలో భాగంగా దివ్యాంగులకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించడానికి ప్రత్యేక హక్కులతో పాటు 5% రిజర్వేషన్ కల్పించారు. వారి స్వావలంబనకై తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు ఏడు లక్షల 30 వేల దివ్యాంగులకు ప్రతి నెల మూడు వేల పదహారు రూపాయలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది. అలాగే వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో వెళ్లడానికి అవరోధ రహిత వాతావరణం కల్పించుటకు, అన్ని సంస్థల్లో ర్యాంపులు నిర్మాణమే గాక అచట దివ్యాంగులు ఉపయోగించుకునే మూత్రశాలలు, వీల్ చైర్ లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టం వీలు కల్పించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించడానికి స్వయం ఉపాధి పథకం కింద 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నది ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికను జోడించి అనేక అభివృద్ధి చెందిన ఉపకరణాలను కూడా అందజేయడం జరుగుతున్నది.

# కొనుగోలుదారు సంతోషమే వ్యాపారాభివృద్ధికి పునాది

వస్తు కొనుగోలు లేదా సేవలను పొందడమనే అంశానికి ఖాతాదారు లేదా కొనుగోలుదారు లేకుండా జరగదు. నేటి డిజిటల్ యుగపు ఈ-కామర్స్ లేదా ఈ-మార్కెటింగ్ ఉద్యమంలో ఖాతాదారు, వ్యాపార వేత్తల మధ్య సంబంధం మరో రూపును సంతరించుకుంటున్నది. ప్రపంచవ్యాప్త కొనుగోలుదారుల పాత్రను గమనించిన పౌర సమాజం 2010 నుంచి ప్రతి ఏట 19 మార్చిన "అంతర్జాతీయ ఖాతాదారు లేదా కొనుగోలుదారు దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లయింట్స్)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్త 213కు పైగా కంపెనీలు వివిధ రకాల వస్తు విక్రయాలు, సేవలను అందిస్తున్నప్పటికీ వారి అందరి వ్యాపారాలకు ఊపిరిగా ఖాతాదారు లేదా కొనుగోలుదారు నిలుస్తున్నాడు. వ్యాపారంలో ముందుకు దూకుతున్న వ్యాపారస్తుల విజయం వెనుక రహస్యం కొనుగోలుదారు సంతృప్తి మాత్రమే అని రుజువు అయ్యింది. కొనుగోలుదారుడి సిఫార్సు మాత్రమే వ్యాపారాభివృద్ధికి పునాది:



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఈ రోజున పాత ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలపడం, సేవల్లో లోపం జరిగితే క్షమాపణలు కోరడం, కొనుగోలుదారుల అభిరుచులను తెలుసుకోవడం, ఖాతాదారుల సమస్యలను పరిష్కరించడం, ప్రత్యేక డిస్కౌంట్‌లను ఇవ్వడం, ఉచిత సేవలు అందించడం, ఖాతాదారు సంతృప్తి పడడం లాంటి కార్యక్రమాలు చేయవచ్చు. కొనుగోలుదారు సంతృప్తి మాత్రమే భవిష్యత్తు వ్యాపారానికి పెట్టుబడి అని తెలుసుకోవాలి. పాత ఖాతాదుల సిఫార్సుతోనే దాదాపు 68 శాతం కొత్త ఖాతాదారుల వస్తారని తెలుసుకోవాలి. మన కొనులుదారులే మనకు ప్రచార కార్యకర్తలుగా ఉపయోగపడతారు. మన పూర్వ ఖాతాదారులే మన నేటి 50 శాతం వ్యాపారాభివృద్ధికి దోహదపడతారు.

ఈ వ్యాపార రహస్యాలను తెలుసుకొని వ్యాపారవేత్తలు, మేనేజర్లు తమ పంథాను మార్చుతుంటూ ప్రస్తుత కొనుగోలుదారులకు సంతప్తికర సేవలను అందిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలి. నేటి కొనుగోలుదారు రేపటి వ్యాపారాభివృద్ధికి పెట్టుబడి అని నిత్యం గుర్తుంచుకోవాలి. వ్యాపార సామ్రాజ్యాలు పాటించే నైతిక వ్యాపార సూత్రాలు మాత్రమే వారి వ్యాపార అభ్యున్నతికి ఊతం ఇస్తాయని మరువరాదు. వ్యాపార వేత్తలు, ఖాతాదారుల మధ్య ఆరోగ్యకర సంబంధాలు నెలకొన్నపుడు ఇరు పక్షాలకు మేలు కలుగుతుందని తెలుసుకోవాలి.

# మాడభూషి జీవితం నేటి తరానికి ఆదర్శం

మాడభూషి అనంత శయనం అయ్యంగార్ ప్రముఖ న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, అత్యుత్తమ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, విశిష్ట పండితుడిగా, లోకసభ స్పీకర్ గా, పాత తరానికి చెందిన జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4 న ఆంధ్రప్రదేశ్ లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచనూరులో జన్మించారు. తిరుపతిలోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఏ పట్టా పొందిన తరువాత, 1913 లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1912 లో గణిత విషయ ఉపాధ్యాయుడిగా నియుక్తులై, 1915లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. స్వల్ప వ్యవధిలో, ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనంగా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చాలా చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించారు. తన సొంత రాష్ట్రంలోనే, బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు, అయ్యంగార్ అధిక మెజారిటీతో సభకు ఎన్నికయ్యారు. వాస్తవాలు మరియు గణాంకాలతో అతని సహజమైన చర్చా నైపుణ్యాల ద్వారా, అయ్యంగార్ త్వరలోనే అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. మొదట వ్యక్తిగత సత్యాగ్రహ ప్రచారంలో తరువాత 1942 'క్విట్ ఇండియా ఉద్యమంలో' పాల్గొన్నందుకు 1940, 1944 మధ్య అయ్యంగార్ దాదాపు మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజంలోని అణగారిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్యకలాపాలలో అయ్యంగార్ పాల్గొన్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నారు. తరువాత, హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయినారు. 1946-47 మధ్య కాలంలో పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కూడా పని చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యంగార్‌ను దాని డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950-52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్లమెంటు డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. సమావేశాలను నైపుణ్యంగా నిర్వహించారు. అయ్యంగార్ గొప్ప, సమర్థ వంతమైన పార్లమెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధనలను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు. 1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడినప్పుడు, అయ్యంగార్ ఐదేళ్లపాటు ఆయనను స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది. 1960 లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, భారతదేశం లోని శాసనసభల ప్రిసైడింగ్ అధికారుల సమావేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో అయ్యంగార్ మూడవ సారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్‌గా పనిచేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామాటిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూషన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక - సాంస్కృతిక, విద్యా సంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్‌గా పనిచేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు. మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు.

అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి అతన్ని ప్రేరేపించింది. బీహార్ గవర్నర్‌గా పూర్తి కాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యంగార్ 1978 మార్చి 19 న తన 87 వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.

# కూనారం ఓవర్ బ్రిడ్జ్ పనులు నత్తనడక ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పెద్దపల్లి జిల్లా, మార్చి,18(వుదయం) ప్రతినిధి: కూనారం వద్ద నిర్మాణంలో ఉన్న ఓవర్ బ్రిడ్జ్ పనులు నత్తనడక నడుస్తున్నాయి. దసరా నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు అందక ఆర్థికంగా కష్టాల్లో పడిపోయారు. వలస కూలీలు మూడు నాలుగు నెలలుగా జీతాలు రాక తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఈ ప్రాజెక్టు ముందుకు సాగుతున్నప్పటికీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కూనారం రైల్వే గేటు నిత్యం వందలాది రైళ్ల రాకపోకల కారణంగా తరచుగా మూసివేయబడుతుంది. ఒక్కసారి గేటు మూసివేస్తే తిరిగి తెరవడానికి గంట సమయం పడుతోంది. ఫలితంగా ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. అంబులెన్స్‌లు, రవాణా వాహనాలు నిలిచిపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది. ఇక గేటు ఇరువైపులా ఏర్పడ్డ గుంతలు ప్రయాణికులకు మరింత అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



పరకాల మార్చి 18 (వుదయం ప్రతినిధి)పరకాల విద్యుత్ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బాధితులు రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ),సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం,రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ వాపోయారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు. భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ నినోస్ లో ఘనంగా గ్రాడ్యుయేట్ వేడుకలు.





కరీంనగర్ 18 (వుదయం ప్రతినిధి):కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా సెయింట్ జార్జ్ నినోస్ రేకుర్తి, విద్యానగర్ మరియు తీగలగుట్టపల్లి బ్రాంచుల యొక్క విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కరీంనగర్ జిల్లా లైబ్రరీ చైర్మన్ సత్తు.మల్లేశం సెయింట్ జార్జ్- మరియు ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి ఇన్చార్జిలు సంగీత , సంధ్య మరియు స్వప్న మొదటగా జ్యోతి ప్రజలను చేసి వేడుకలను ప్రారంభించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించి కిండర్ గార్డెన్-2 విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది.

# పరకాల బస్టాండ్ కేంద్రంలో చలివేంద్రమును ప్రారంభించిన మాజీ ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు.



పరకాల మార్చి 18 పరకాలలో మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు దాహత్తిని తీర్చలనే సేవా దృక్పథంతో మానవ సేవయే మాధవ సేవ అని భావించి పరకాల పట్టణానికి చెందిన వైశ్య సంఘ ముగ్గురు మిత్రులు అరుణ ఫర్టిలైజర్ సంజయ్ మెడికల్స్,గంగా వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ప్రజా సేవలో భాగంగా చలివేంద్రం ను ఏర్పాటు చేసి పరకాల ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం మార్చి మాసం మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయం అందించే దిశగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయానీకులకు ప్రజలందరికీ చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి మాసం నుండి జూన్ ఎండాకాలం పూర్తయ్యే వరకు పరకాల అరుణ ఫర్టిలైజర్ మరియు సంజయ్ మెడికల్స్, గంగా వాటర్ ప్లాంట్ సహకారంతో చలివేంద్రమును నిర్వహిస్తామని మానవసేవయే మాధవ సేవగా భావించి ఈ చలివేంద్రమును ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎంతో సంతోషంగా ఉందని ప్రజల సహాయ సహకారాలతో దేవుని అనుగ్రహంతో రాబోయే కాలంలో మరింత ప్రజాసేవ చేయడానికి కృత నిశ్చయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్,సి ఆర్ సి. తిరుపతి, ట్రాఫిక్ గైడ్ సిబ్బంది సదానందం బస్ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు పలువురు పాల్గొన్నారు.

# కోటకొండ గార్లపాడులను మండలాలుగా ప్రకటించాలి

## సీఎంకు వినతి పత్రం అందజేసిన సిపిఐఎంఎల్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య





నారాయణపేట టౌన్ మార్చ్ 18( వుదయం ప్రతినిధి)అన్ని అర్హతలు ఉన్న కోటకొండ , గార్లపాడు గ్రామాలను మండలులుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హైదరాబాద్ లో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ కోటకొండ అతిపెద్ద గ్రామమని దీనితో పాటు గార్లపాడు ను కూడా మండలాలుగా ప్రకటించాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. గతంలో నారాయణపేట జిల్లా పర్యటన సందర్భంగా కోటకొండ ,గార్లపాడు గ్రామాలను మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అని వారు మరోసారి సీఎంకు గుర్తు చేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అనేక గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామని సిపిఎం నాయకులు మరోసారి సీఎంకు గుర్తు చేశారు. కోటకొండ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గతంలో మేము సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఇతర అఖిలపక్ష నాయకులు అందరం కలిసి కేశవరావు కమిటీకి విన్నవించిన ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించలేదు. ఆనాటి నుండి నేటి వరకు మండలాలు ఏర్పాటు చేయాలని ఉద్యమాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి నూతన మండలాలను ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా ఇచ్చిన వినతి పత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ పార్టీ నాయకులు బి రాము,కాశీనాథ్, హాజీ మలాంగ్, బి యాదగిరి లతోపాటు తదితరులు ఉన్నారు.

# మురికి కాలువల తో అనారోగ్య బారిన పడుతున్నప్రజలు



పెద్దపల్లి జిల్లా: మార్చి, 18(వుదయం) ప్రతినిధి: శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో మురికి కాలువలు సమస్యగా మారాయి. వీటి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, గ్రామ ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాలువల్లో నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా, కీటకాలు, దోమలు పెరిగి డెంగూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.

స్థానికులు పలు మార్లు గ్రామపంచాయతీ అధికారులకు సమస్యను వివరించినప్పటికీ, వారు పట్టించుకోకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గ్రామం మొత్తం చెత్తతో నిండిపోయి, కాలువలు మురికితో కప్పుకుపోవడం ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

స్థానికులు అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాలువలను శుభ్రం చేసి, మురికి నీటికి తగినరీతిలో పారుదల కల్పించాలని, లేకుంటే తాము ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# అష్టోత్తర శత కలశములచే అభిషేకం...



కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి వారికి అష్టోత్తర శత (108) కలశములచే ప్రత్యేక అభిషేక కార్యక్రమం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ సందర్భంగా యజ్ఞచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించబోయే కళ్యాణం సందర్భంగా ఇట్టి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాసాచార్యులు మగ్రిపల్లి రంగాచార్యులు ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి అన్నం అనిల్ ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పడాల వెంకటేశ్వరరావు పడాల నారాయణ గౌడ్ చిలుక గంగాధర్ శత్యనారాయణ గౌడ్ కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విజయోత్సవ సంబరాలు



మధిర మార్చి 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ లో 42% బిసి రిజర్వేషన్ ప్రవేశపెట్టినందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు నిధుల సహాయంని రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా టిపిసిసి ఆదేశాలు మేరకు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు బాణా సంచా కాలుస్తూ, స్వీట్స్ పంచిపెడుతూ సంబరాలు నిర్వహించారు. ఆనాడు భారత్ జోడో యాత్ర లో బి సి రిజర్వేషన్ 42% ఇస్తాను అని జాతీయ కాంగ్రెస్ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట నిలబెట్టుకొన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లు ప్రవేశ పెట్టటం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, షేక్ జహంగీర్, బాణావతు వెంకటరమణ,తలపుల వెంకటేశ్వర్లు, దేవి శెట్టి రంగారావు, చెరుకూరి నాగార్జున, యన్నం కోటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ, బాహటం వనజ, మునుగోటి వెంకటేశ్వర్లు, సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి

మంచిర్యాల, మార్చి18(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకానికి శ్రీకారం చుట్టిన స్వయం ఉపాధి కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన కో అపరేటివ్ ఫైనస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి మంగళవారం హైదరాబాద్ తన కార్యాలయంలో ఒక ప్రకటనలో విడుదల చేశారు.

అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఈపీఎఫ్ పెన్షన్ రూ. 5 వేలు పెంచాలి

జనగామ, మార్చి18(వుదయం ప్రతినిధి): హన్మకొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఈపీఎఫ్ పెన్షన్ 5000 రూపాయలు పెంచాలని, అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం మొదలైన స్కీం వర్కర్ లందరికీ ప్రభుత్వ విత్తనాలతో సమానంగా జీతాలు పెంచాలని కార్మికులు కోరారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.

# పరకాల పట్టణ కేంద్రంలోఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షకు పరకాల జర్నలిస్టుల సంఘం మద్దతు.



హైదరాబాద్,మార్చి18(వుదయం ప్రతినిధి): షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని మందకృష్ణ మాదిగా పిలుపువేరకు పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీ ఆధ్వర్యంలో 9వ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఏక శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లు ప్రవేశపెట్టి బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేయాలనిడిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షకు పరకాల మండల పరిధిలోని జర్నలిస్టుల సంఘం నాయకులు మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు దాసరి రమేష్ ఎండి పాష మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు కోడెపాక భాస్కర్ మాదిగ మాదిగ విద్యా సమైక్యబొచ్చు నవదీప్ మాదిగ ఏకు కృష్ణ కృష్ణ మాదిగ ఒంటేరు పరమేష్ మాదిగ బొచ్చు రాకేష్ మాదిగ బోట్లజాను మాదిగలు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తా: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి





మధిర,మార్చి18(వుదయం ప్రతినిధి) గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకు త్వరలోనే పరిష్కారిస్తానని పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. కృష్ణాపురంలో ఉన్న బోనకల్,ముదిగొండ గురుకుల పాఠశాల ఉపాధ్యాయలు పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా నా గెలుపులో గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల ఆదరణ మరువలేనిదని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని త్వరలోనే వాటన్నిటికీ పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు యలమద్ది.వెంకటేశ్వర్లు,ఆర్.రంగారావు మాజీ జిల్లా అధ్యక్షులు మోతుకురి.మధు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మా రెడ్డి రాష్ట్ర బాధ్యులు పుట్లూరి.వెంకటేశ్వరరెడ్డి,వెంకటేశ్వరరావు,రమణ, మధిర మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు చిలుకూరి.సత్యనారాయణ రెడ్డి,పోలె.సుధాకర్,అసోసియేట్ అధ్యక్షులు జమీర్,గౌరవాధ్యక్షులు పిల్లి.నరసింహారావు గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం సామినేని వంశీ,శ్రీనివాస్ , చారి,నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తా: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



మధిర,మార్చి18(వుదయం ప్రతినిధి) గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకు త్వరలోనే పరిష్కారిస్తానని పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. కృష్ణాపురంలో ఉన్న బోనకల్,ముదిగొండ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా నా గెలుపులో గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల ఆదరణ మరువలేనిదని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని త్వరలోనే వాటన్నిటికీ పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలమద్ది.వెంకటేశ్వర్లు,ఆర్.రంగారావు మాజీ జిల్లా అధ్యక్షులు మోతుకూరి.మధు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి రాష్ట్ర బాధ్యులు పుట్లూరి.వెంకటేశ్వరరెడ్డి,వెంకటేశ్వరరావు,రమణ, మధిర మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు చిలుకూరి.సత్యనారాయణ రెడ్డి,పోలె.సుధాకర్,అసోసియేట్ అధ్యక్షులు జమీర్,గౌరవాధ్యక్షులు పిల్లి.నరసింహారావు గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం సామినేని వంశీ,శ్రీనివాస్ , చారి,నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పనిలో ఎలాంటి అవినీతి లేకుండా కూలీలు చెల్లించాలి

### మండల బిజెపి అధ్యక్షుడు గోపాల కృష్ణ

అలంపూర్ మార్చి 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మండలం లోని బింగిదొడ్డిలో ఉపాధి హామీ పనిని పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కచ్చితంగా రోజువారి వేతనం 303 రూపాయలు ఇవ్వాలని, వేసవి కాలం ఉన్నందున వారికి మంచి నీరు ఉండేటట్లు, నీడ ఉండడానికి టెంట్లు వారికి కావాల్సినటువంటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకం కాబట్టి నరేంద్ర మోడీ జీ వేసవికాలంలో గ్రామీణ ప్రజలకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఈ పథకం అమలు చేయడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. కాబట్టి ఎలాంటి అవినీతికి తావు లేకుండా వచ్చిన ప్రతి ఉపాధి హామీ కూలికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలియజేశారు. ఈ ఉపాధి హామీ పనిలో 260 రకాల ఉపాధి పనులు ఉన్నవి గ్రామీణ ప్రజలు రైతులు ఈ పథకాలను ఉపయోగించుకోవాలని



తెలిపారు. రైతులకు పశువులకు సంబంధించిన కొట్టాలు, మట్టికి సంబంధించినటువంటి, కాలువలు, కంప చెట్లు తొలగించడం, నీటి గుంతలు, ఇలా 260 రకాల పనులు ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ ప్రజానీకానికి ఇలాంటి గొప్ప పథకము అమలు చేస్తున్నాడు. కాబట్టి ఉపాధి హామీ అధికారులు కూడా గ్రామాలలో ఉన్న ప్రజలకు ఈ రెండు వందల అరవై రకాలలో శాశ్వత పనులు చేయించుకోవాలని తెలియజేయాలి. వారిని ఈ పథకాలు ఉపయోగించు కునేలా తెలియజేస్తూ గ్రామాలను దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడంలో భాగంగా ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, సీనియర్ నాయకులు రాజోలి సంజీవరెడ్డి, వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే తల్లిదండ్రులకు పాద పూజా

జయశంకర్ భూపాలపల్లి మార్చి 18(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు వారి వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో విలువలతో కూడిన విద్యను నేర్చుకొని, సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు అదేక్రమంలో సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు





మాటాడుతూ పిల్లలు కాంపిటీటివ్ స్పిరిట్ తో ముందుకెళ్లి ఎవరైతే పది పాయింట్లు సాధిస్తారో వారందరికీ ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు సహాయం అందజేస్తానని,నాతో పాటుగా ఇంకా కొంతమంది దాతలు ఆర్థిక సహాయం చేయుటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చదువులో పోటీ పడుతూ ముందుంటే ఆర్థికంగా ఆదుకుంటామన్నారు పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవించాలని ఇష్టంగా చదువుకొని తల్లిదండ్రులకు చదివు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుధారాణి, సరితా దేవి,హెూలీ పాషా,శ్రీనివాస్, వసుదప్రియ,ఇ.వీరేశం,లీలరాణి, ఫర్హానా కౌసర్, రజిత, సాహెద బేగం , ప్రసూనా, పూర్ణిమ,ఆంజనేయులు లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంకు అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలి

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్



దమ్మపేట, మార్చి18(వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా, కనీ వినీ ఎరుగని రీతిలో ఆరు వేల కోట్లతో సుమారు ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం ఎంతో శుభ పరిణామం అని దీనిలో భాగంగానే ప్రభుత్వం నుంచి ఈ నెల పదిహేడు తారీఖు నుండి వచ్చేనెల ఐదో తారీఖు వరకు దరఖాస్తులను అర్హులైన యువతీ,యువకుల నుండి స్వీకరించనుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. క్యాటగిరీ1 కింద రూ. లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుంది. క్యాటగిరీ2 కింద రూ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది అని వివరించారు. క్యాటగిరీ3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయంతో గిరిజన, హరిజన, మైనార్టీ, బడుగు,బలహీనవర్గాల యువతీ,యువకులు అర్హులైన వారందరూ ఈ నెల పదిహేడు తారీఖు నుండి వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్: హెచ్‌టీటీపీఎస్:// టీజీవోబీఎంఎంఎస్. సీజీజీ. జీవోవి. ఇన్ చేసుకుని నాలుగు లక్షల వరకు ఋణాలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి యువత శ్రేయస్సు, ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రవేశ పెట్టిన ఇదొక గొప్ప,మంచి సదావకాశం, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అర్హులైన యువతను భాగస్వామిగా చేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ప్రజా ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ కు, కేబినేట్ మంత్రి వర్గానికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కు ,స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ కు తెలంగాణ రాష్ట్ర యువత తరుపున హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక ధన్యవాదములు, అర్హులైన యువతీ యువకులు అందరూ ఈ మంచి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ సేవా కేంద్రాలలో నిర్ణీత సమయంలో వచ్చేనెల ఐదో తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు రాజీవ్ యువ వికాస్ యోజన పథకానికి కావలసిన డాక్యుమెంట్స్

- ఆధార్ కార్డు
- రేషన్ కార్డు
- (ఇన్కమ్) ఆదాయ సర్టిఫికెట్
- కులం సర్టిఫికెట్
- ఫోటో
- స్టడీ సర్టిఫికెట్
- మొబైల్ నెంబర్

గమనిక:

అప్లై చేయాలి అనుకున్న వాళ్ళు తమ పేరు తప్పకుండా రేషన్ కార్డు లో ఉండవలెను. లేనిచో అప్లికేషన్ ఆన్లైన్ కావడం లేదనీ రమేష్ తెలియచేశారు.

## బైపాస్ సందర్భంగా స్ట్రక్చర్లు, ఇతర నిర్మాణాలపై సమీక్ష



నల్గొండ మార్చి 18(వుదయం ప్రతినిధి): రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ బైపాస్ జాతీయ రహదారి 565 కు సంబంధించి అవార్డు పాస్ చేయడం, పనుల ప్రారంభం వంటివి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె తన ఛాంబర్ లో నేషనల్ హైవే 565 నల్గొండ బైపాస్ పై జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ రోడ్డుకు సంబంధించి అవార్డు పాస్ చేసేందుకు గాను ముందుగా పత్రికలో నోటిఫికేషన్ విడుదల చేయటం, అలాగే మార్కెట్ ధర నిర్ధారణ, వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని సూచించారు. బైపాస్ సందర్భంగా స్ట్రక్చర్లు, ఇతర నిర్మాణాలపై ఆమె సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ విశ్రాంత భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్య నారాయణ, జాతీయ రహదారుల సంస్థ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బీసీ బిల్లు దేశానికి రోల్ మోడల్



నారాయణపేట టౌన్ మార్చి 18( వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్ఫూర్తి దాయక నాయకత్వం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సమున్నత అభివృద్ధే ధ్యేయంతో బి.సి.బిల్లు అసెంబ్లీలో ప్రకటించడం చాలా సంతోషకర విషయం అని నారాయణపేట జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం బిసి వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. వెనుకబడిన తరగతుల సమున్నత అభివృద్ధికి బి.సి.రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు అందరిని ఏకతాటిపైకి తెచ్చి ఆమోదింప చేసిన ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, స్థానిక నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి,డాక్టర్ వాకిటి శ్రీహరి కి అఖిల పక్ష శాసనసభ్యులు అందరికీ కాంత్ కుమార్ ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## 2025 రబీ ధాన్యం సేకరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

### ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 18(వుదయం ప్రతినిధి): 2024 -25 రబీ ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో రబీ ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ఉద్దేశించి శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రబీలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /- రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 5 వేల హెక్టార్లు సాగయ్యిందని, 12 లక్షల 14449 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 11 లక్షల 26021 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 5,68,152 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా 5,57,869 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 2,10,000 మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 74,3 టన్నులు సన్న ధాన్యాన్ని కొన్నట్లు తెలిపారు.

కాగా గత రబీలో జిల్లాలో 3 లక్షల 7018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను జిల్లావ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 304 కేంద్రాలు దొడ్డు ధాన్యం కొనుగోలుకు, 71 కేంద్రాలు



సన్నధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 39 లక్షల 46,725 గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని ఆమె చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, డిఆర్డిఏ, తూనికలు కొలతలు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎవరి పని వారు నిర్వర్తించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకూడదని, ధాన్యం కొనుగోలులో ఏవైనా తప్పులు చేసిన, లేదా అందుబాటులో లేకున్నా ఇబ్బందులు సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిద్ధంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏదైనా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు లేదా నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే ఆ సెంటర్ ను తీసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు తో పాటు, అన్ని శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన వివరాలన్నింటిని ఒకేలా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కై అన్ని కేంద్రాల వద్ద కాలిపర్స్ తో పాటు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పత్రికలలో వచ్చే వార్తలకు సంబంధిత కొనుగోలు కేంద్రం ఇంచార్జిలే వివరణ ఇవ్వాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్ పాకెట్లతో పాటు, మందులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, అలాగే గన్ని బ్యాగులు, క్యాలిపర్లు, తూకం కొలిచే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెంటనే ఓపిఎంఎస్ ఎంట్రీ చేయాలని, ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే రైతుల నుండి పాస్ బుక్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలన్నిటిని





తీసుకోవాలన్నారు. రైతులు ధాన్యం తేమశాతం 17 శాతానికి మించకుండా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 14117 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 200 క్యాలిపర్లు, 253 తూకం కొలిచే యంత్రాలు ఉన్నాయని, జిల్లాలో 146 రైస్ మిల్లులు ఉండగా ,6.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థ్యం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐదుగురు సిబ్బందితో పాటు, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హమాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ ల ఏర్పాటు తోపాటు, ఇంటర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంప్రదించేందుకుగాను గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెల్ లో ఏర్పాటుచేసిన 9963407064 నంబర్ కు వారి సమస్యలను తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు. రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వద్దని, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిసిఓ పత్య నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్డీవో, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రబీ ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ పై రూపొందించిన గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్



జన్నారం, మార్చ్ 18(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కొత్తూరుపల్లి గ్రామ పోచమ్మ ఆలయ నిర్మాణం కోసం రాఘవేంద్ర ఫౌండేషన్ చైర్మన్,తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ విరాళం అందజేశారు.

మంగళవారం ఉదయం ఆయన జన్నారం పట్టణంలో ఆ దేవాలయ కమిటీ సభ్యులకు ఇరవై వేల రూపాయలు విరాళంగా అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

సూర్యాపేట, మార్చి18(వుదయం ప్రతినిధి): ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి మద్దిలేటి అన్నారు. పట్టణంలోని మహాత్మ గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ సెల్ పట్టణంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పసుపుల మద్దిలేటి అధ్యక్షతన సూర్యాపేట పట్టణంలో బస్టాండ్ లో మంగళవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపిక

దేవరకొండ, మార్చి18(వుదయం ప్రతినిధి): దేవరకొండ మండలం ముదిగొండ గన్యానాయక్ తండాకు చెందిన నేనావత్ దేవులనాయక్ టీజీపీఎస్సీ విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్(గ్రేడ్-2) ఉద్యోగానికి ఎంపికైనట్లు మంగళవారం తెలిపారు. జోనల్ ర్యాంక్ 196 సాధించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పీహెచ్డీ చివరి సంవత్సరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు, తండావాసులు, తోటి స్నేహితులు, సంతోషం వ్యక్తం చేశారు.

# కార్మికుల హక్కులను అమలు చేయాలి





జయశంకర్ భూపాలపల్లి మార్చి 18(వుదయం ప్రతినిధి) కార్మికుల హక్కులను అమలు చేయాలి అని రాష్ట్ర టీవీఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కొమరయ్య భవన్ ఏఐటియుసి కార్యాలయంలో మంగళవారం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3 వ మహాసభ ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు ఈ మహాసభ కి రాష్ట్ర టీవీఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దినదినం అభివృద్ధి చెందుతున్నటువంటి క్రమంలో కార్మికుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉన్నందున గ్రామాలలో మండలాలలో జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు సెంట్రింగ్ వర్కర్స్ ఎలక్ట్రీషియన్ ప్లంబర్ పెయింటర్స్ కార్పెంటర్స్ మట్టి పని వర్కర్ మార్బుల్ వర్కర్ తదితర రంగాలలో పనిచేసే కార్మికులందరిని గుర్తించి విస్తృతవిధిగా ఉన్న కార్మికులను ఐక్యం చేసి కమిటీలు వేసుకొని వారి హక్కుల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ఏఐటీయూసీ నాయకత్వం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ జిల్లాలో ఏఏ మండలాలలో కార్మికులకు అడ్డాలు లేని ఏరియాలలో ఎమ్మార్వో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అడ్డాల కోసం షెడ్లు నిర్మించి మూత్రశాలలో ఏర్పాటు చేసే విధంగా ప్రజావాణిలో దరఖాస్తు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి తప్పిదాలు లేకుండా కార్మికుల ప్రయోజనాల దృశ్య కార్మిక సమస్యలు పరిష్కరించే అటువంటి విధంగా ప్రభుత్వం కృషి చేసి కార్మికులకు ప్రమాదం జరిగితే ఇప్పుడు ఇస్తున్న ఆరు లక్షల 30 వేల రూపాయలు కాకుండా పది లక్షల రూపాయలు. పాక్షిక శాశ్వత అంగవైకల్యం చెందితే 5 లక్షల రూపాయలు ఇవ్వాలని వివాహ డెలివరీ కర్చులకు 30 వేల రూపాయలు చొప్పున ఇస్తున్న రూపాయలు కాకుండా లక్ష చొప్పున ఇవ్వాలని మెడికల్ బెనిఫిట్ క్లైమ్ ను ఆపివేశారని తక్షణం దాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు ఢిల్లీ పంజాబ్ హర్యానా త్రిపుర కేరళ వంటి ఇతర రాష్ట్రాలలో కార్మికులకు పెన్షన్ స్కాలర్షిప్ గృహ వసతి వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో ఈ మూడు సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు తక్షణం తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ 6000 రూపాయలు అమలు చేయాలని స్కాలర్షిప్ ఇవ్వాలని ఇందిరమ్మ గృహాలు కార్మికులందరికీ అందజేసే విధంగా ఉండాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భూపాలపల్లి జిల్లాలో గతంలో ఏలువ ఆఫీస్ లేకపోవడం వల్ల ప్రతి కార్మికుడు ములుగు కు వెళ్లవలసి వచ్చేదని ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే తో మాట్లాడి భూపాలపల్లికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసును తీసుకురావడం జరిగిందని కార్మికులకు కష్టాలు రాకుండా దూరం చేశామని అన్నారు.తక్షణం లేబర్ అధికారులు పెండింగ్లో ఉన్న యాక్సిడెంటల్ డెత్ ప్రస్తుత వివాహ కానుక సాధారణ మృతి క్లెయిమ్స్ లను తక్షణం వారి వారి ఎకౌంట్లో డబ్బులు జమ చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కుడుదుల వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ

**అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ**

**ఈ చట్టం బీసీల పోరాట మొదటి విజయం**

**బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన సీఎంకు, బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు**

**బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపెందర్**



నల్గొండ మార్చి 18(వుదయం ప్రతినిధి): బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపెందర్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కట్టికోలు దీపెందర్ మాట్లాడుతూ ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇదే సమయంలో ఈ బిల్లు కు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, జి.శ్రీ రంగారావు, ప్రశాంత్, వేణు, కోటేష్, పవన్ కుమార్, సంతోష్, సాయి, అరవింద్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 18(వుదయం ప్రతినిధి) రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి అని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ప్రభుత్వనికి డిమాండ్ చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం అమలు చేస్తున్న తరుణంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులు చాలామంది ఉన్నారని వారిని కూడా పరిగణలోనికి తీసుకొని వారికి ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు రేషన్ కార్డు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చాలామంది యువత వివాహం చేసుకుని పిల్లలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పేరుతో నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పిస్తున్న రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువతను కూడా గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం కింద అవకాశం కల్పించాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు

# రైతులకు తక్కువ వడ్డీకే నాబార్డ్ రుణం, సబ్సిడీ అందిస్తాం

***నాబార్డ్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్ బొల్ల శ్రీనివాసులు***



అలంపూర్ మార్చి 18 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే రైతన్నల సమస్త అభివృద్ధి సాధ్యమని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని, అందుకు ప్రత్యేకంగా సహకార శాఖను కూడా ఏర్పాటు చేసిందని, దానికి కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా మంత్రిగా ఉన్నారని నాబార్డ్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ బొల్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నాడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీడీఎమ్ లు షణ్ముగ చారి, మనోహర్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ రెడ్డితో కలిసి అయిజ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సింగిల్ విండో)ను సందర్శించారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ మార్కెట్, పెస్టిసైడ్ దుకాణం, ఫర్టిలైజర్, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాల కేటాయింపు, వాటి అమలును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా రైతులకు గొర్రెలు, బర్రెలు, పౌల్ట్రీ, తదితర ఎన్నో స్కీములకు తక్కువ వడ్డీ రేట్లకే ఎక్కువ మొత్తంలో రుణాలు అందించి, అలాగే గణనీయమైన సబ్సిడీ కూడా నేరుగా రైతుల ఖాతాలకు చెల్లించే కేంద్ర పథకాన్ని రైతాంగం ఉపయోగించు కోవాలని ఆయన కోరారు.

నాబార్డ్ నేరుగా రైతులకు రుణాలు ఇవ్వదు. బ్యాంకుల ద్వారా రుణం ఇవ్వడమే కాకుండా సబ్సిడీని కూడా రైతులకు అందిస్తుందన్నారు.ఎమ్ ఎస్ సి పథకం కింద ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అయిజ పట్టణంలోనే సూపర్ మార్కెట్ ను ప్రారంభించి ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించడమే కాకుండా పలువురు సిబ్బందికి ఉపాధి, అలాగే సొసైటీకి ఆదాయాన్ని పెంచే సంస్థగా అనతి కాలంలోనే అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. సింగిల్ విండో కార్యాలయాన్ని ఒక మండల కేంద్రంలోనే కాకుండా పెద్ద గ్రామాల్లో కూడా బ్రాంచీలు ఏర్పాటు చేసి ఈ సేవలన్నీ కూడా అక్కడ అందే విధంగా చూడాలని, ఇటువంటి సొసైటీలు కర్ణాటక రాష్ట్రంలో చాలా ఉన్నాయని ఆయన ఉదహరించారు. సొసైటీ అవసరాల రీత్యా నాబార్డ్ నుంచి ఒక గూడ్స్ వెహికల్ ను 100% గ్రాంటు గా 6 లక్షల 50వేల రూపాయలు అందిస్తామని, మిగతాది సొసైటీ భరించే విధంగా కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాలని ఆయన డి డి ఎం లకు సూచించారు. వరల్డ్ లార్జెస్ట్ ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ పథకం కింద అయిజ పట్టణంలో ఇదివరకే సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో 2000 మెట్రిక్ టన్నుల గోదాము మరియు అత్యాధునిక రైస్ మిల్ ఏర్పాటుకు మహబూబ్ నగర్ డిసిసిబి ప్రతిపాదనలు పంపించిందని,

ఈ ప్రతిపాదనను వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇతరత్రా ఉన్నత ఆలోచనలతో సొసైటీ అభివృద్ధి కొరకు అయిజ సింగల్ విండో అధ్యక్షుడు ఏవైనా ప్రతిపాదనలు డిసిసిబి ద్వారా నాబార్డ్ కు పంపితే, వాటి మంజూరు ఇచ్చేందుకు అధిక ప్రాధాన్యతతో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మల్లేష్, సిబ్బంది జీవన్, శ్రీనివాస్, భక్తప్రహ్లాద్, రాజు, ఆంజనేయులు, భూమిక, లావణ్య, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాస్ పథకం

**నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం.**

**ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్.**



వెల్దండ మార్చి 18 (వు దయం ప్రతినిధి) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాస పథకాన్ని ప్రారంభించిందని వెల్దండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్రెడ్డి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని ముదిగొండ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసపథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని,స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఎర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వార రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.4 లక్షల వరకు రాయితీతో రుణం మంజూరు చేయనుందని తెలిపారు. 60-80%వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అన్నీ సంక్షేమ పథకాలు రెండు కళ్ళలాగా అమలు చేస్తూ అన్నీ ప్రాంతాలను, అన్నీ వర్గాలకు న్యాయం చేస్తున్నాడన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమని పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



కొండపాక మార్చి18(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర , బాలికల గురుకుల పాఠశాలల్లో 2025/26వ విద్యా సంవత్సరానికి గాను ఏర్పడ్డ బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా డిసిఓ మహదేవుని శివప్రసాద్ కోరారు. 6, 7,8,9వ తరగతుల్లో చేరాలనుకునే బాల,బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రంలోని మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు అర్హులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సంవత్సర ఆదాయం రూ .1,50,000/-లుగా, పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ .2,00,000/-లు ఆదాయ పరిమితి మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రతి విద్యార్థి బోనోఫైడ్, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకారణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం తో పాటు ఫోన్ నెంబర్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కచ్చితంగా ఉండాలన్నారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఆగస్టు 31వ తారీకు వరకు పది సంవత్సరాలు నిండి 12 సంవత్సరాల వయస్సు మించకుండా ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాల వయస్సు మినహాయింపు ఉంటుందన్నారు. హెచ్టిటిపిఎస్ :చ ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్. తెలంగాణ. గవర్న. ఇన్ వెబ్సైట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు . దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 15 నుండి హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని డిసిఓ మహాదేవుని శివప్రసాద్ తెలిపారు.

# సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు : కలెక్టర్



మెదక్, ( 2025 మార్చ్ 18 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు,ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందినదని జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరత తో పంటలు ఎండిపోవడం జరగలేదని, తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సాగునీరు సరఫరా విషయంలో వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ దేవేందర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం కు భాద్యత లేదా...?

**-మహనీయుల చరిత్రను కనుమరుగు చేయకండి కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావ్**



కరీంనగర్ 18(వుదయం ప్రతినిధి):కరీంనగర్ జిల్లాకు సింహాద్వారం,కూత వేటు దూరంలో ఉన్నటువంటి తిమ్మాపూర్ మండల కేంద్రం లో గల ఆర్ టిసి బస్టాండ్ ముందర నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు తొలగించాలని గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా కూడా స్పందించకపోవడం పై స్థానికుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు భాద్యత లేదా? అంటూ కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ పక్షాన హాజరైన సునీల్ రావ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాం వ్యవస్థ కు మూలమైన అంబేద్కర్, తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా కూడా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు.మహనీయుల విగ్రహలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని అన్నారు.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో చోట్ల మహనీయుకు సంబందించిన విగ్రహాలను పార్టలకతీతంగా ఏర్పాటు చేసామని తెలిపారు. కానీ తిమ్మాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన విగ్రహా విషయలో గత ఎమ్మెల్యే, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహల ముసుగులు తొలగించడం లో అశ్రద్ధ వహించడం చాలా భాదాకరమన్నారు.ముసుగులు తొలగించాలని పార్టీలకతీతంగా జేఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన పూర్తి తెలుపుతున్నామని ప్రకటించారు. ముసుగులు తొలగించడం లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ పూర్తి భాద్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే పరిధిలోని అంశం కాదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేసారు.మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగా రావ్,బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,బూట్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్,వేల్పుల రవీందర్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,గడ్డం అరుణ్, కామెర శ్రీనివాస్,నేదునూరి గంగరాజం,సముద్రాల లక్ష్మణ్,ఉప్పులేటి రాజు,కామెర వెంకటేష్ లు సంఘీభావం ప్రకటించగా,జేఏసి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, వంతడుపుల సంపత్,కనకం రాములు,బోయిని కొమురయ్య,మేడి అంజయ్య,పార్నంది జలపతి,ఎలుక అంజయ్య,సంగుపట్ల మల్లేశం,కోయడ మురళి,వేల్పుల మల్లయ్య,బుర్ర శ్రీనివాస్ గౌడ్,పిట్టల మహేష్, సునీల్ రెడ్డి,మల్లేశం గౌడ్,గొల్ల గణేష్,ఇనుకొండ సంపత్,పాములగారి రాజ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ముస్లిం మైనారిటీల సన్మానం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 18 వుదయం ప్రతినిధి: బిజెపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఊట్కూరు అశోక్ గౌడ్ ను సొంత గ్రామమైన, మండలమైన రాజపేట మండల ముస్లిం మైనార్టీలు మంగళవారం మసీదు సమీపంలో శాలువా, పూలమాలలతో సత్కరించి మిఠాయి తినిపించారు. సొంత మండలం అయిన రాజపేట వాసి బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజపేట మండలం ముస్లిం మైనారిటీల సంఘం అధ్యక్షులు తయ్యాబలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తయ్యాబలి, సలావుద్దీన్, శ్యామ్యాజ్, ఉస్మాన్, అస్సు, జహంగీర్, తాకీర్, కలీం, అహ్మద్, జాంగిర్, ఖాజా రాజపేట మండల పట్టణ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ : కలెక్టర్

మెదక్, ( 2025 మార్చ్ 18 వుదయం ప్రతినిధి : అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి రాయితీని పొందుతూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా 22,000 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని, హౌస్ ఓనర్స్ కి మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ




చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేసి ఈ నెల 31లోపు 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం నంబర్ 9154293341, అలాగే రామాయంపేట పురపాలక సహాయ కేంద్రం నంబర్ 9963290800 లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

# ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు వేడుక...

కొత్తగూడ మార్చి 18(వుదయం ప్రతినిధి ):మంగళవారం ఓటాయి జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, స్టాఫ్,విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కుశకుమార్ పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షల మెటీరియల్ ప్యాడు, పెన్నులు, పెన్సిల్, ఎ రెనర్, షార్ప్నర్ లను ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, గంగారాం యం ఈ ఒ అరోజు రమాదేవి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే



విషయాల పై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య,అజ్మీరా కోటేశ్వర్, బి దశరథ్ కుమార్ ఇస్లావత్ రాజు, బి రమేష్, ధనుసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






జయశంకర్ భూపాలపల్లి మార్చి 18(వుదయం ప్రతినిధి) లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్స్ తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ కొరకు ఎదురు చూస్తున్నారని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో "విలేజ్ పోలీస్ ఆఫీసర్" ల నియామకం.. ఎస్సై డి సైదులు

తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 18, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా ఎస్పీ "శరత్ చంద్ర పవార్" ఆదేశానుసారము విలేజ్ పోలీస్ ఆఫీసర్(విపిఓ) వ్యవస్థను జిల్లాలోని అన్ని మండలాలలో ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా శాలిగౌరారం మండలంలో "విలేజ్ పోలీస్ అధికారులను" జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నియమించామని స్థానిక ఎస్సై డి సైదులు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో గల ఒక్కో గ్రామానికి ఒక్కో కాన్స్టేబుల్ ను గ్రామ అధికారిగా నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చని, ప్రజలు కొన్నిసార్లు పోలీస్ స్టేషన్ కి రావడానికి భయపడటం, లేదా పోలీస్ స్టేషన్ కి వెళ్లలేక నేరాలను బయట పెట్టకపోవడం జరుగుతుందని, అలా జరగకుండా ప్రజలు తమ సమస్యలు విపిఓ కి చెప్పుకొని తగు పరిష్కారం పొందవచ్చని అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా పోలీసులతో ప్రజలు మమేకమై మెరుగైన సేవలను పొందడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు.



గ్రామాల వారిగా నియమించిన పోలీసుల వివరాలు:

ఊట్కూరు – కే వెంకటయ్య, బండమీదిగూడెం – టి సతీష్,
అడ్లూరు – జె శ్రీనివాసులు, శాలిగౌరారం – పి సైదులు,
తిరుమల రాయని గూడెం – ఏ మౌనిక, ఎన్జీ కొత్తపల్లి – ఎస్డి నజీరుద్దీన్, భైరవుని బండ – బి విక్రం,
అంబారిపేట, తుడిమిడి – వి సతీష్,
చిత్తలూరు – బి లక్ష్మణ్,
ఆకారం – టీ దేవేందర్,
పెర్కకొండారం – వి నాగయ్య,
వల్లాల – వి సతీష్ కుమార్,
జాలోని గూడెం – టి శ్రీనివాస్, మాదారం కలాన్ – ఎం రమేష్,
తక్కెళ్ళ పహాడ్ – రవి నాయక్,
శాలి లింగోటం, రామగిరి – జె శ్రీనివాస్, వంగమర్తి – జె లింగయ్య,
ఇటుకుల పహాడ్ – ఎం సునీత, ఉప్పలంచ – ఎం జానయ్య,
మనిమద్దె – వి నరసింహ,
గురజాల – జి మనోహర్, రామంజపురం – ఎన్ సునీల్.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలి



నారాయణపేట టౌన్ మార్చ్ 18( వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ఐదు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ ధర్నా అనంతరం కలెక్టర్ ఆఫీసులో డి ఎల్ పి ఓ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ ధర్నా కు అధ్యక్ష వర్గంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు,ముఖ్య వక్తలుగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము హాజరు అయ్యారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ ఛుట్టో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో మిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు అని ఆయన గుర్తు చేశారు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన వాటిని జమ చేయలేదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు అని పనిచేసే శ్రమ జీవులకు కడుపునిండా తిండి కూడా సరిపోవడం లేదన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్, ఎ.నర్సిములు, నరేష్, రామచందర్, నరసింహ, మహాదేవ్, రఫీ, నర్సిములు, బాలకృష్ణ,తాయప్ప, ఆశప్ప, బాలప్ప, రఘు, మొగులప్ప, కృష్ణయ్య, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జకారియా స్కూల్లో వీడ్కోలు సమావేశం.

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 18 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం లిజాల సెయింట్ జెకారియస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలి లిమంగళవారం నిర్వహించారు. లిసెయింట్ జెకారియస్ హైలి లిస్కూల్ కౌంట్ సంస్థ అధినేత బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్లి లిడెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి ల లిఆధ్వర్యంలో జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ అన్నపురెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం కాగా ఈ సమావేశంలో జాన్ బిషప్ గొల్లపల్లి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని అదే విధంగా మంచి మార్కులతో పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సలహాలు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు పరీక్షల్లో ప్రశ్నలకు ఎలా జవాబులు రాయాలనే విషయాలను వివరించారు. అనంతరం పదవ తరగతి



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్కేల్లు, పెన్నులు అందజేశారు. లిసాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పాఠశాల 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులులి లిఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలి



నారాయణపేట టౌన్ మార్చ్ 18( వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ఐదు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ ధర్నా అనంతరం కలెక్టర్ ఆఫీసులో డి ఎల్ పి ఓ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ ధర్నా కు అధ్యక్ష వర్గంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు,ముఖ్య వక్తలుగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము హాజరు అయ్యారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ ఛుట్టో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో మిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు అని ఆయన గుర్తు చేశారు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన వాటిని జమ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు అని పనిచేసే శ్రమ జీవులకు కడుపునిండా తిండి కూడా సరిపోవడం లేదన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్, ఎ.నర్సిములు, నరేష్, రామచందర్, నరసింహ, మహాదేవ్, రఫీ, నర్సిములు, బాలకృష్ణ,తాయప్ప, ఆశప్ప, బాలప్ప, రఘు, మొగులప్ప, కృష్ణయ్య, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూమి సమస్యను పరిష్కరించిన అధికారులు



బెల్లంపల్లి, మార్చి18 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూరు మండలం అచ్చులపూర్ శివారు కొమ్ముగూడెం లో నెలకొన్న భూ సమస్యను మండల అధికారులు సమన్వయంతో ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలుగాకుండా మంగళవారం పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే మండలం లోని కొమ్ముగూడెం సర్వే నం: 542 లో గతంలో ఒక గుంట భూమి అటవీ శాఖకు దుర్గం చిన్నమ్మ ఇచ్చారు. ఈ స్థలాన్ని అనుకోని కొంత భూమిలో గ్రామస్థులకు చిన్నమ్మకి వివాదం నడుస్తుంది. తహశీల్దార్ ఇమ్రాన్ సూచన మేరకు గిర్దావర్, సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి నివేదించగా చిన్నమ్మను తహశీల్దార్ కార్యాలయంకు పిలిపించి వివాద స్థలం మీది కాదని నచ్చచెప్పి సమస్యను పరిష్కరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను, దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కుమారస్వామి, ఎంపిడిఓ శ్రీనివాస్, డిటీ ప్రసాద్, ఎస్ఐ కిరణ్ కుమార్, గిర్దావర్ ఏజజోద్దీన్, సర్వేయర్ వసంత రావు, హనుమంతు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : బీసీ నేతలు



మెదక్, ( 2025 మార్చ్ 18 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీలో మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించినందుకు పార్టీలకు అతీతంగా అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లును వెంటనే పార్లమెంట్ కు పంపి కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని తెలంగాణ అఖిలపక్షం కలిసి పార్లమెంటులో ఆమోదించే విధంగా కృషి చేయాలన్నారు.

# 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యం.

మండల కేంద్రంలో పుస్తకాలు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ సబవత్ మోతిలాల్



కాసిపేట మార్చి 18 (వుదయం విలేకరి) మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం అదనపు పాలన అధికారి (రెవెన్యూ) సభావత్ మోతిలాల్ దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ వారి సహకారం తో కాసిపేట మండలం లోని 22 గ్రామ పంచాయతీ లలో వయోజన విద్యా కార్యక్రమం లో భాగంగా 100% శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యం తో ప్రారంభించబడి దిగ్విజయంగా నడుపబడుతున్న చదువూ నేర్చుకుంటున్న వారికి పుస్తక ఆవిష్కరణ చేసి పుస్తకాలను వాలంటీర్లు సూపర్వైజర్ల కు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



పట్టుదలతో అందరికీ చదువు నేర్పించి అక్షర ధనం చేసి ఆదర్శవంతంగా తవ మండలాన్ని తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమం లో వయోజన విద్యా పిడి అజ్మీర పురుషోత్తం నాయక్ లీడింగ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి , ఎంపీ డీవోవో సత్యనారాయణ సింగ్ , తహసీల్దార్ భోజన్న , ఎంపీ ఓ శేఖ్. సఫ్దర్ అలీ, ఏపిఎం వెంకటేశ్వర్ ఉపాధ్యాయురాలు, శాంకరీ , జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయండి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి మార్చి 18 (వు దయం ప్రతినిధి)నియోజకవర్గంలోని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25న కుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా ను తుమ్ చేయాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం నిరుద్యోగ యువతీ యువకులకు అమనగల్ పట్టణ కేంద్రంలోనీలి బిఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలోబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ మండల నిరుద్యోగ యువతీ,యువకులతోజాబ్ మేళాకి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారుఈ నంధర్భంగా...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూజినియోజకవర్గంలోని నిరుద్యోగ



యువతీ,యువకులను దృష్టిలో ఉంచుకొని లిఈనెల 25 వ తారీఖు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో%జ.ఖ.=% ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి మెగా జాబ్ మేళనిలిప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని,50 కి పైగా కంపెనీలతో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళ ద్వారా 5,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల అందించడమే లక్ష్యంగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని,జాబ్ మేళా యొక్క వివరాలను ప్రతి నిరుద్యోగికి తెలియపరచి,

వారిని చైతన్య పరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉద్యోగ అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సంధర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో...ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,అభినవ్ రెడ్డి,అండేకర్ రాజశేఖర్,మల్లేష్ నాయక్,దుడ్డు కృష్ణ,శాంతిలాల్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.

## ఎం వి కృష్ణారావు.



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 18.రాజుపేట జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంవీ కృష్ణారావు పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు గురించి మాట్లాడుతూ మంచి మార్కు లను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి మీ భవిష్యత్తు బాగు చేసుకోవాలని కోరినారు. ప్రధానోపాధ్యాయులు మంగ్య ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు 10వ తరగతి పై ఆధారపడి ఉంటుందని మీ కృషి చాలా అవసరమని చక్కగా విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించాలని కోరినారు. ఈ సమావేశంలో వీరన్న, నళిని, లలితా, దేవి, రమా, బిక్షపతి, కాజా ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం వి కృష్ణారావు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించి అత్యధిక మార్కులు సాధించాలని తెలియజేసినారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




నాగర్ కర్నూల్ మార్చి 18(వుదయం ప్రతినిధి)
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెట్రోల్ పంపు లో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెట్రోల్ బంకు వచ్చే కస్టమర్లతో పాటు ఆ దారి గుండా వెళ్లే వారికి స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యంగా గౌరవ ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచన మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్ ఎస్ ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. మట్టి కుండలలో స్వచ్ఛమైన మినరల్ నీటిని అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. పెట్రోల్ బంకుకు వచ్చే వినియోగదారులు ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# సీఐ శివశంకర్ కు ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఘన సన్మానం.




కోదాడ టౌన్ మార్చి 18(వుదయం) కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయ పాలకవర్గం పట్టణ నూతన సిఐ శివశంకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపులు మాట్లాడుతూ పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలని మనస్ఫూర్తిగా కోరారు. పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ భగవంతుని కృపతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా పాడి పంటలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత పట్టణంగా కోదాడని తీర్చిదిద్దేందుకు కృషిచేయాలి కోరారు. పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంగవీటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పెదనాటి నరసింహారావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, వేమూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమంలో భోజనం చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



బెల్లంపల్లి, మార్చి18 వుదయం ప్రతినిధి) 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు పరిశీలించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థినులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో వంటశాల, గదులు, మూత్రశాలలు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 10వ తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సకాలంలో హాజరు కావాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాయాలని, పలు మెళకువలను విద్యార్థినులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కారుకు కృతజ్ఞతలు తెలిపిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట



బెల్లంపల్లి, మార్చి18 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ మంగళవారం బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా రాహుల్ గాంధీకి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులకు తాండూరు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పట్టేం విష్ణు కళ్యాణ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వుదయం ప్రతినిధితో చారవణిలో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదంతో రేవంత్ సర్కార్ బీసీల పక్షపాతి అని మరోసారి చాటుకుందని తెలిపారు.


# ఎస్సీ వర్గీకరణ న్యాయ బద్ధంగా చేయాలి..


తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసి



ములుగు మార్చి 18 (వుదయం ప్రతినిది) ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎలగందుల మొగిలి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎన్ నిరసన దీక్షా ఉద్యమకారులకు పూలమాల వేసి ,అనంతరం సభను ఉద్దేశించి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణఆదివాసి. మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ కు షమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్టు లో కొన్ని కులాలకు తప్పుడు గ్రూపులో చేర్చడం మూలంగా షెడ్యూల్ కులాలలోని చిన్న కులాలకు అన్యాయం జరుగు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని కలిసి వర్గీకరణ క్యాబినెట్ ఆమోద రిపోర్టు కొన్ని కులాలకు గ్రూపులు కేటాయింపు తప్పుడు తడకగా ఉందని వెంటనే సరి చేసి షెడ్యూల్ కులాలలోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం సమాన పంపిణీ చేయాల్సిందిగా కృష్ణ మాదిగ విజ్ఞప్తి చేసినప్పటికీ విజ్ఞప్తి చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు కులాల వర్గీకరణ రిపోర్టును సరిజేయకుండా మళ్లీ అదే రిపోర్టుకు చట్ట బద్ధత కల్పించే కుట్రలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నెలలో జరగబోవు తుడుం దెబ్బ బహిరంగ సభను షెడ్యూల్ తెగలలోని వర్గీకరణకు కమిషన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నీ డిమాండ్ చేస్తూ బహిరంగ సభను వేలాదిగా ప్రజలు ఈ ప్రాంతంలోని మాదిగలు దళితులు, ఆదివాసీలు, మహజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.గోవిందరావుపేట మండల కేంద్రం దీక్ష కు విచ్చేసి మద్దతు ప్రకటించిన ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నేత, లిదళిత రత్నలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ,
ముస్లిం మైనారిటీ జమాతే గోవిందరావుపేట మండల నాయకులు మహమ్మద్ దాదాభాయ్, మహమ్మద్ షారుఖ్, భారత రాష్ట్ర సమితి గోవిందరావుపేట మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్, మంగలి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా నాయకులు దేవరకొండ ఏడుకొండలు మహాజన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగ ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ మాదిగ కళామండలి గోవిందరావుపేట మండల అధ్యక్షులు జన్ను సాంబయ్య మాదిగ గోవిందరావుపేట గ్రామ భూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ తాటికాయల యాదగిరిమాదిగ, గుండె కొమురయ్య మాదిగ ఎర్ల నాగరాజ్ మాదిగ, బండ్ల జాన్ మాదిగ బొడ్డు శంకర్ మాదిగ, కొత్తపల్లి నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత.





బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చ్ 18.బయ్యారం మండలకేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్బంగా వారికీ మంగళవారం బయ్యారం మండల కాంట్రాక్టర్,మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్ సేవ దృక్పధంతో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు గౌని ఐలయ్య విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు పలు సూచనలు చేసి ధైర్యం చెప్పారు.అలాగే పరీక్ష సామాగ్రి దాత కత్తి రమేష్ మాట్లాడుతూ బయ్యారంలో పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ ఉతిర్ణతలో మొదట వచ్చిన వారికి ప్రత్యేక బహుమతి అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎమ్ ఈ ఓ దేవేంద్ర చారి, రవీందర్,బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం,తెలంగాణ బిసి సంక్షేమ సంఘం బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి గండు సురేష్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్,పెన్నులు,స్కెల్స్ తదితర సామాగ్రి విద్యార్థులకు అందజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి...!



హైదరాబాద్,మార్చి18(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అడ్మిషన్స్ కోసం మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ రహత్ ఖానం ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వలిగొండ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్.పి.వెంకటేశ్వర్ రావు , డాక్టర్.జె.చిన్నబాబు, డాక్టర్.వెంకటేశ్వర్లు , డాక్టర్.రవిందర్ రావు, జె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జిల్లా ఉపాధ్యక్షులు గా ఆరే సత్యం

జన్నారం, మార్చ్ 18(వుదయం విలేఖరి) తెలంగాణ గల్ఫ్ కార్మిక సంక్షేమల సమితి మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు.ఈ కమిటీలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరే సత్యం ను ఎన్నుకున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆరే సత్యం మాట్లాడుతూ చింతగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నుండి ఉపాధ్యక్షులు ఎన్నుకున్నందుకు కోరు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ గల్ఫ్ కార్మికుల సేవే లక్ష్యంగా సౌదీ అరేబియాలో 20 సంవత్సరాలు పనిచేశామన్నారు.గల్ఫ్ కార్మికుల కోసం ఇప్పటివరకు గత ప్రభుత్వాలతో ఎన్నో పోరాటాలు చేశామని భవిష్యత్తులో కూడా కమిటీకి సహకరిస్తూ అన్ని విధాలుగా గల్ఫ్ కార్మికుల తరపున పోరాటం చేస్తానని పేర్కొన్నారు.




# చదువు నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలి

## –జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

బెల్లంపల్లి, మార్చి18 (వుదయం ప్రతినిధి) శిక్షణ కేంద్రంలో కుట్టుశిక్షణ పొందుతూ నిరక్షరాస్యులైన మహిళలకు చదువు నేర్పించడం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు అవకాశం ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం 100 శాతం అక్షరాస్యత కార్యక్రమంలో చదువు నేర్చుకుంటున్న నిరక్షరాస్యులకు జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి వాచకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని నిరక్షరాస్యులైన మహిళలకు చదువు నేర్పుతున్న వాలంటీర్లు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, గురువులుగా గౌరవించబడతారని, 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడంలో వాలంటీర్ల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. చదువు నేర్చుకొని మహిళలు ఆర్థికంగా సైబర్ నేరాల వలన మోసపోకుండా జాగ్రత్త పడాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను జీవితానికి అన్వయించుకొని అభివృద్ధిలో ముందడుగు వేయాలని తెలిపారు. కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం



చేయడానికి చదువు అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



# టాటా నుంచి

## మరో అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు..

ఇప్పుడు టాటా మోటార్స్ కంపెనీ నుంచి మరో ఎలక్ట్రిక్ కారు మార్కెట్ లోకి విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. కాగా టాటా కంపెనీ రాబోయే హారియర్ ఈవీ ప్రొడక్షన్ రెడీ వెర్షన్ ను ప్రవేశపెట్టింది. ఈ కారు త్వరలో ఇండియాలో అందుబాటులోకి రావచ్చుట. ఇంతకుముందు ఈ కారు జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రదర్శించింది టాటా కంపెనీ. అయితే అప్పుడు ఇది కేవలం ఎగ్జిబిషన్ మోడల్ మాత్రమే. కానీ ఇప్పుడు టాటా ఈ కారును టెస్ట్ ట్రాక్ లో నడపడం ద్వారా దాని సామర్థ్యాలను ప్రదర్శించిందట. కాగా ఈ హరియర్ ఈవీ కారు అద్భుతమైన డిజైన్ తో రానుంది. దాని లుక్ పెట్రోల్ వెర్షన్ ని పోలి ఉంటుందట. అయితే దీనిలో కొన్ని ప్రత్యేక మార్పులు చేసిందట. అదేమిటంటే ఇది పెట్రోల్ వెర్షన్ నుండి భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. కాగా కారు డిజైన్ ను మరింత మెరుగుపరచడం కోసం దీనిలో కొత్త స్టైల్ అల్లాయ్ వీల్స్ ను ఏర్పాటు చేశారట. కారు వెనుక భాగం మునుపటిలాగే కనిపిస్తుందట. కానీ దీనికి కనెక్ట్ చేయబడిన ౹ాజుణ టెయిల్ లైట్లు ఉంటాయట. అలాగే ఇది కొద్దిగా భిన్నంగా ఉంటుందని, అలాగే వెనుక బంపర్ కూడా పునః రూపకల్పన చేయబడిందని చెబుతున్నారు. ఇప్పుడు ముందు బంపర్ లాగా నిలువు స్లాట్ లకు సరిపోతుందట. లోపలి భాగంలో టాటా హారియర్ ఈవీ లేఅవుట్ పెట్రోల్ వెర్షన్ ని పోలి ఉంటుందట. క్యాబిన్ ముఖ్యాంశాలు వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేకు మద్దతు ఇచ్చే 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ తో ఉ ందట. ఇందులో 10.25 అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 10 స్పీకర్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయట. అలాగే భద్రత కోసం దీనికి ఏడు ఎయిర్ బ్యాగులు, జుదీణతో కూడిన ౹ాదీూ, వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360 డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్ తో కూడిన ఎలక్ట్రానిక్




పార్కింగ్ బ్రేక్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ౹ాదీూ, ౹ాజుణుూ వంటి ఫీచర్లను అందించింది టాటా కంపెనీ.

# స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ప్రారంభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం గడిచిన సెషన్‌లోని ముగింపుతో పోలిస్తే లాభాల్లో కదలాడుతున్నాయి. ఈ రోజు ఉదయం 9:19 సమయానికి నిఫ్టీ 106 పాయింట్ పెరిగి 22,612 కు చేరింది. సెన్సెక్స్ 321 పాయింట్లు పెరిగి 74,487 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 103.52 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 71.25 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.28 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.65 శాతం పెరిగింది. నాస్‌డాక్ 0.31 శాతం పుంజుకుంది. స్టాక్ మార్కెట్ స్థిరీకరణలో భాగంగా సోమవారం మిడ్ క్యాప్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించగా, చిన్న షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. డాలర్ ఇండెక్స్ బలహీనత,



దేశీయ ఈక్విటీ మార్కెట్లో కొనుగోళ్ల దన్నుతో డాలర్ మారకంలో రూపాయి విలువ 24 పైసలు

పెరిగి 86.81 వద్ద స్థిరపడింది. డెరివేటివ్స్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకల నేపథ్యంలో 'బ్యాంకు ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంది' అంటూ ఆర్‌బీఐ భరోసాతో ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు కోలుకుంది. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఎస్‌అండ్‌పీ సూచీ 0.65 శాతం, నాస్‌డాక్ 0.31 శాతం, డోజోన్స్ 0.85 శాతం లాభపడ్డాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ, హాంకాంగ్ హాంగెసెంగ్ 1 శాతం మేర లాభంతో కదలాడుతుంటే.. షాంఘై, ఆస్ట్రేలియా ఏఎస్‌ఎక్స్ మాత్రం బలహీనంగా ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.4,488 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.6,001 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అంతంత మాత్రమే



15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల తక్కువగా ఉన్నాయి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానంలో స్పష్టమైంది. 2021-22లో రూ.21,342.43 కోట్లు, 2022-23లో రూ.13,174.27 కోట్లు, 2023-24లో 9,640.84 కోట్లు, 2024-25లో రూ.3,989.72 కోట్లు విడుదల చేశారు. అందులో పట్టణ స్థానిక సంస్థలకు 2021-22లో రూ.956 కోట్లు కేటాయించగా, రూ.1,157.35 కోట్లు విడుదల చేశారు. 2022-23లో రూ.990 కోట్లు కేటాయించగా, రూ.735.75 కోట్లు విడుదల చేశారు. 2023-24లో రూ.1,046 కోట్లు కేటాయించగా, రూ.984.55 కోట్లు విడుదల చేశారు. 2024-25లో రూ.1,109 కోట్లు కేటాయించగా, రూ.305.05 కోట్లు విడుదల చేశారు. మొత్తం నాలుగేళ్లలో రూ.4,101 కోట్లు కేటాయిస్తే, రూ.3,182.7 కోట్లు విడుదల చేశారు. గ్రామీణ స్థానిక సంస్థలకు 2021-22లో రూ.1,939 కోట్లు కేటాయించగా, రూ.969.50 కోట్లు విడుదల చేశారు. 2022-23లో రూ.2,010 కోట్లు కేటాయించగా, రూ.948.35 కోట్లు విడుదల చేశారు. 2023-24లో రూ.2,031 కోట్లు కేటాయించగా, రూ.3,974.19 కోట్లు విడుదల చేశారు. 2024-25లో రూ.2,152 కోట్లు కేటాయించగా, రూ.2,109.97 కోట్లు విడుదల చేశారు. మొత్తం నాలుగేళ్లలో రూ.8,132 కోట్లు కేటాయిస్తే, రూ.8,002.01 కోట్లు విడుదల చేశారు.





# మళ్లీ మారుతీ సుజుకీ ధరల పెంపు

దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి మరోమారు తమ వాహన ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి తమ వాహన ధరలను 4 శాతం వరకు పెంచాలని నిర్ణయించినట్లు ఆ కంపెనీ సోమవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. దీంతో గత రెండు నెలల్లో ఇది రెండోసారి పెంపు కావడం గమనార్హం. తయారీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ వ్యయాల భారాన్ని కొంతభాగం వినియోగదారులకు బదిలీ చేయడం మినహా వేరే మార్గం లేదని ఆ కంపెనీ పేర్కొంది. ఈ కంపెనీ ప్రాథమిక మోడల్ అల్టో కె-10 నుంచి ఇన్విక్టో మోడళ్లను విక్రయిస్తోంది. వీటి ధరల శ్రేణీ రూ.4 లక్షల నుంచి రూ.29 లక్షల వరకు ఉంది. ఇంతక్రితం మోడళ్లను బట్టిగరిష్ఠంగా రూ.32,500 వరకు పెంచేసింది. తాజా పెంపునతో కొనుగోలుదారులపై మరింత భారం పడనుంది.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లో నకిలీ ఉత్పత్తులు

ఇ-కామర్స్ సంస్థల్లో నకిలీ ఉత్పత్తులు, ప్రామాణికత లేని ఉత్పత్తులపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఎట్టకేలకు దృష్టి పెట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి దిగ్గజ ఆన్‌లైన్ విక్రేతలకు చెందిన గిడ్డంగులపై బీఐఎస్ దాడులు చేసి వేలాది ధృవీకరించని ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మార్చి 7న లక్నో, గురుగావ్, ఢిల్లీలోని ఇ-కామర్స్ గిడ్డంగులపై బీఐఎస్ దాడులు నిర్వహించింది. లక్నోలోని అమెజాన్ గిడ్డంగి నుండి 215 బొమ్మలు, 24 హ్యాండ్ బ్లెండర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బీఐఎస్ సర్టిఫికేషన్ లేకుండా విక్రయిస్తున్నారు. ఫిబ్రవరి 2025లో గురుగావ్‌లోని అమెజాన్ గిడ్డంగిపై జరిగిన దాడిలో 58 అల్యూమినియం ఫాయిల్స్, 34 మెటాలిక్ వాటర్ బాటిళ్లు, 25 బొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పివిసి కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఫ్లిప్‌కార్ట్ గురుగావ్ గిడ్డంగిలో జరిపిన సోదాల్లో సర్టిఫికెట్లు లేని 534 స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు, 134 బొమ్మలు, 41 స్పీకర్లు స్వాధీనం చేసుకున్నారు. బీఐఎస్ గుర్తింపు లేని ఉత్పత్తులను ఆయా సంస్థల్లో నిరంతరం విక్రయించడంపై ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో సోదాలు చేసినట్టు సమాచారం.



# బ్యాంకింగ్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు

ఈక్విటీ మార్కెట్ ఐదు రోజుల నష్టాలకు తెర దించింది. ప్రపంచ మార్కెట్లలో ఏర్పడిన ర్యాలీకి తోడు బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్‌ను లాభాల్లో నిలిపింది. ఇంట్రాడేలో 547.44 పాయింట్లు లాభపడి 74,376.35ని తాకిన సెన్సెక్స్ చివరికి 341.04 పాయింట్ల లాభంతో 74,169.95 వద్ద ముగిసింది. నిఫ్టీ 111.55 పాయింట్ల లాభంతో 22,508.75 వద్ద క్లోజయింది. మార్కెట్లో కన్సాలిడేషన్ కొనసాగుతున్నదని రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ పరిశోధనా విభాగం వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా అన్నారు. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 24 పైసలు పుంజుకుని 86.81 వద్ద ముగిసింది. ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీసపై దివాలా చర్యలు ప్రారంభించాలంటూ కంపెనీకి ఆపరేషనల్ క్రెడిటర్ అయిన రోజ్‌మెర్టా డిజిటల్ సర్వీసెస్ కంపెనీ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు 7 శాతం మేరకు నష్టపోయాయి. ఈ షేరు బీఎసఈలో 7.18శ నష్టంతో రూ.46.91 వద్ద ముగియగా ఎన్ఎసఈలో 7.22శ నష్టంతో రూ.46.86 వద్ద ముగిసింది. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ రరూ.1601.13 కోట్ల మేరకు తగ్గి రూ.20,691.20 కోట్ల వద్ద స్థిరపడింది.

# జాతీయం – అంతర్జాతీయం

## వక్ఫ్ బిల్లుపై తప్పుదారి పట్టిస్తున్నారు



న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టానికి ప్రతిపాదిత సవరణలపై ముస్లింలను ప్రతిపక్షాలు 'తప్పుదారి పట్టిస్తున్నాయి' అని బిజెపి సోమవారం ఆరోపించింది. బిల్లు పార్లమెంట్ ఆమోదముద్ర పొందినట్లయితే స్పష్టమైన టైటిళ్లు ఉన్న వక్ఫ్ ఆస్తుల్లో 'ఒక్క అంగుళమైనా' పరాధీనం కాదని బిజెపి స్పష్టం చేసింది. అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డ్ (ఎఐఎంపిఎల్‌బి) సారథ్యంలో పలు ముస్లిం సంస్థలు ఢిల్లీలో వక్ఫ్ (సవరణ) బిల్లుపై నిరసన ధర్నాలో పాల్గొన్న నేపథ్యంలో బిజెపి ఆ ఆరోపణ చేసింది. పలువురు ఎంపిలు ధర్నాలో పాల్గొన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చిన పక్షంలో ముస్లింలు ఎన్నటికీ క్షమించబోరని ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు టిడిపి. జెడి (యు), ఎల్‌జెపి(రామ్‌విలాస్)లను ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ హెచ్చరించారు. ఆ ధర్నాపై వ్యాఖ్యానించవలసిందని మీడియా కోరినప్పుడు బిజెపి ఎంపి తేజస్వి సూర్య స్పందిస్తూ, 'దేశంలో వోటు బ్యాంకు రాజకీయాలు భయం ఆధారంగానే ఎల్లప్పుడూ సాగుతున్నాయి. సెక్యులర్ పార్టీలుగా చెప్పుకుంటున్నవి అనుసరించే పద్ధతే అది' అని అన్నారు. 'వక్ఫ్ ఆస్తుల యాజమాన్యంలో ప్రొఫెషనలిజాన్ని, మేలైన నిర్వహణను, పారదర్శకతను తీసుకురావడమే వక్ఫ్ బిల్లును తేవడంలో ప్రభుత్వ ఉద్దేశం అని ప్రతి ఒక్కరికీ హామీ ఇస్తున్నాను' అని తేజస్వి సూర్య ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. వక్ఫ్‌కు చెందని భూముల ఆక్రమణకు వక్ఫ్ బోర్డు అధికారాల దుర్వినియోగం చెందకుండా ప్రభుత్వం చూసిందని ఆయన తెలిపారు. 'స్పష్టమైన టైటిళ్లు ఉన్న అన్ని సంస్థలు, ఏళ్ల తరబడి ఉనికిలో ఉన్న అన్ని ప్రార్థనా స్థలాలలో ఏ ఒక్కదానికీ కొత్త వక్ఫ్ చట్టం గురించి భయం ఉండరాదు' అని సూర్య అన్నారు. ముస్లింలను తప్పుదారి పట్టించే యత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు, 'అటువంటి భూముల్లో ఒక్క అంగుళం పరాధీనం కాదు' అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై సూర్య విరుచుకుపడుతూ, సెక్యులర్ పార్టీలుగా చెప్పుకుంటున్నవి ముస్లింల కోసం ఏమీ చేయలేదని, అవి వారిని బెదరగొట్టే, తప్పుదారి పట్టించే యత్నాలే చేశాయని ఆరోపించారు. 'వక్ఫ్ బోర్డులను మరింత పటిష్ఠం చేయడమే ప్రభుత్వ ఉద్దేశం' అని సూర్య చెప్పారు.


## మరికొన్ని గంటల్లో భూమ్మీదకు సునీతా విలియమ్స్



ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఉత్కంఠ కలిగిస్తున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరికొద్ది గంటల్లో భూమ్మీదకు రానున్నారు. 9 నెలల సుదీర్ఘ కాలం తరువాత ఎట్టకేలకు తిరిగి భూమికి ప్రయాణం కావడానికి మార్గం సుగమం కావడంతో వారి అపూర్వ ప్రయాణాన్ని నాసా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు , భారత కాలమానం ప్రకారం మార్చి 19 అంటే బుధవారం తెల్లవారు తెల్లవారు జాము 3.27 గంటలకు వారు భూమి మీదకు చేరుకోనున్నారు.

వాస్తవానికి వారు బుధవారం బయలు దేర వలసి ఉండగా ఈ షెడ్యూల్‌ను నాసా ఒకరోజు ముందు జరిపింది. ఈమేరకు నాసా అప్‌డేట్ షెడ్యూల్ విడుదల చేసింది. స్పేస్‌ఎక్స్ నాసా సంయుక్తంగా పంపించిన క్రూ10 ఆదివారం ( మార్చి 16న) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. నలుగురు వ్యోమగాములు అన్నెమెక్ క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్‌లు ఐఎస్‌ఎస్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానాలను భర్తీ చేశారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ 9 లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ బయలుదేరుతున్నారు. మంగళవారం సాయంత్రం అంతరిక్ష కేంద్రం ఫోటోలు 41 నిమిషాల పాటు తీసిన తరువాత సాయంత్రం 4.45 గంటలకు 41 నిమిషాల వ్యవధిలో సోలార్ ప్యానెల్ ద్వారా క్రూ డ్రాగన్ బ్యాటరీలు ఛార్జ్ అవుతాయి. సోమవారం రాత్రి 10.45 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) క్రూ డ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్ మూసివేత ప్రక్రియ ప్రారంభమవుతుంది. సోమవారం అర్థరాత్రి 12.45 గంటలకు అంతరిక్ష కేంద్రం నుంచి క్రూ డ్రాగన్ వ్యోమనౌక అన్‌డాకింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. విజయవంతంగా విడిపోయిన తరువాత తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.11 గంటలకు భూకక్షలను దాటుకుని వ్యోమనౌక కిందకు వస్తుంది. భూమిమీదకు ల్యాండ్ అయ్యే ముందు థ్రస్టర్ ఆన్ కాగానే కాప్సూల్ వేగం తగ్గి నెమ్మదిగా భూమి పైకి వస్తుంది. ల్యాండింగ్ మరో 3 నిమిషాలు ఉందనగా, 3 పారాచ్యూట్లు తెరుచుకుంటాయి. వీరి స్పేస్‌ఎక్స్ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న అట్లాంటిక్ సముద్రజలాల్లో దిగుతుంది. ఆ సమయానికి అక్కడ సిద్ధంగా ఉన్న స్పేస్ ఎక్స్ టీమ్ ఈ వ్యోమగాములను బయటకు తీసుకు వస్తారు.

## మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు



ఛత్రపతి శంభాజీనగర్: మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చేయాలని కొందరు డిమాండ్ చేస్తుండడంతో పోలీసులు, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న ఔరంగజేబు సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ఆంక్షలు విధించారు. ఇకపైన అక్కడికి ఎవరైనా వెళితే రిజిస్టర్‌లో సంతకం చేయడంతో పాటు, ఐడి కార్డును చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద విహెచ్‌పి కార్యకర్తలు నిరసనలు చేపట్టి, ఔరంగజేబు సమాధిని నిర్మూలించాలంటూ మెమోరాండంలు సమర్పించారు. బాగా పెరిగింది' అని సమాధి కేర్‌టేకర్ పర్వేజ్ కబీర్ అహ్మద్ తెలిపారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే 'మతమార్పిడికి అంగీకరించకపోవడంతో ఔరంగజేబు సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ ఇద్దరు కుమారులను చంపించాడు, మరాఠా యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను చిత్ర హింసలు పెట్టి చంపాడు. అంతేకాక కాశీ, మథుర, సోమ్‌నాథ్‌లోని అనేక మందిరాలను కూల్చేశాడు' అంటూ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు సమర్పించిన మెమోరాండంలో విహెచ్‌పి పేర్కొంది. 'ఔరంగజేబుకు సంబంధించిన ఎలాంటి చిహ్నం అయినా బాధాకరమే' అని కూడా పేర్కొంది.

ఔరంగజేబు రాజ్యవిస్తరణను మరాఠులు గట్టిగా అడ్డుకున్నారన్నది ఇక్కడ గమనార్హం. ఇదిలావుండగా ఖుల్దాబాద్‌కు వెళ్లే దారిలో అనేక చోట్ల సెక్యూరిటీ పోస్ట్‌లను ఛత్రపతి శంభాజీనగర్ రూరల్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటుచేసింది. సమాధి, తదితర ప్రాంతాల్లో 50 మంది సిఆర్‌పి, 30 మంది స్థానిక పోలీసులు, 20 హోంగార్డులను మోహరించారు. సమాధిని సందర్శించే పర్యాటకులు రిజిష్టరులో తమ పేరు వివరాలు రాయడమేకాక, ఐడి కార్డును చూయించాల్సి ఉంటుంది. కాగా 'ఇక్కడ వాతావరణం ప్రశాంతంగానే ఉంది. ప్రజలు వదంతులను నమ్మకూడదు. ఔరంగజేబు సమాధిని నిర్మూలించాలని డిమాండ్ మొదలయినప్పటి నుంచి పర్యాటకుల సందర్శన సంఖ్య ఇంకా


## పాక్‌లో అహ్మది వర్గంపై రాడికల్ ఇస్లామిస్ట్ పార్టీ నిరసన



లాహోర్ : పాకిస్తాన్‌లో ఒక రాడికల్ ఇస్లామిస్ట్ పార్టీ మైనారిటీ అహ్మది వర్గంపై తన కార్యాచరణను తీవ్రతరం చేసింది. పంజాబ్‌లోని పలు నగరాల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేయకుండా ఆ వర్గం సభ్యులను పార్టీ అడ్డుకున్నదని, వారిని వేధింపులకు గురి చేసిందని సోమవారం ఒక మత సంస్థ ఆరోపించింది. క్రితం శుక్రవారం తెహ్రీక్ ఎ లబ్బాయిక్ పాకిస్తాన్ (టిఎల్‌పి) సభ్యులు పంజాబ్‌లోని ఫైసలాబాద్, సర్గోధా, లయ్యాహ్, గుజ్రన్‌వాలా, సియాల్‌కోట్, బహవల్‌పూర్, ఒకారా జిల్లాల్లోని అహ్మదీల ప్రార్థనా మందిరాలను చుట్టుముట్టి, శుక్రవారం ప్రార్థనలు చేయకుండా ఆపేందుకు అహ్మది సభ్యులను బెదరించారని, 'ముస్లింల ఆచారాన్ని' పాటించనివ్వలేదని జమాత్ ఎఅహ్మదీయ్యా పాకిస్తాన్ (జెఎపి) తెలియజేసింది. వారు అహ్మదీలకు వ్యతిరేకంగా నినాదాలు కూడా చేశారు. అహ్మదీలను అపవిత్రులుగా వారు పేర్కొన్నారు. అహ్మదీల ప్రార్థనా మందిరాలను సీల్ చేయాలని వారు పిలుపు ఇచ్చారు. పోలీసులు ఆ ప్రదేశాలకు చేరుకున్నప్పుడు అహ్మదీల ప్రార్థనా మందిరాలను సీల్ చేస్తామని, శుక్రవారం ప్రార్థనలు చేసినందుకు వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసుల వాగ్దానం చేసేంత వరకు తాము తిరిగి వెళ్లబోమని టిఎల్‌పి సభ్యులు చెప్పారు. అయితే, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రార్థనా స్థలాలను సీల్ చేస్తామని టిఎల్‌పి నిరసనదారులకు పోలీసులు హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకు ముందు పోలీసులు 60 మంది అహ్మదీలపై కేసులు నమోదు చేసి, కరాచీ, దస్కా నగరాల్లో శుక్రవారం ప్రార్థనలు చేసినందుకు 45 మందిని అరెస్టు చేశారు.

## నాగ్‌పూర్‌లో కర్ఫ్యూ..

### డిసిపిలు సహా పలువురికి గాయాలు



నాగ్‌పూర్ : మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో చేపట్టిన నిరసన హింసాకాండకు దారితీయడంతో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు పోలీస్ అధికారులు మంగళవారం తెలిపారు. సోమవారం సాయంత్రం చెలరేగిన హింసాకాండలో ముగ్గురు డిసిపిలు (డిప్యూటీ కమిషనర్స్ ఆఫ్ పోలీస్) సహా 12 మంది పోలీస్ సిబ్బంది గాయపడ్డారని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. హింసాకాండకు సంబంధించి 15 మందిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. కొత్వాలి, గణేష్ పేట్, తహసీల్, లకడ్‌గంజ్, పచ్‌పవోలి, శాంతినగర్, సక్కర్ధార, నందన్‌వన్, ఇమాంబాడా, యశోధర నగర్, కపిల్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ విధించినట్లు ప్రకటించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని ధ్వంసం చేయాలంటూ సోమవారం సాయంత్రం భజరంగ్ దళ్ కార్యకర్తలు చేపట్టిన ఆందోళన హింసకు దారితీసింది. ఒక వర్గానికి చెందిన పవిత్రగ్రంథాన్ని దగ్ధం చేసినట్లు పుకార్లు వ్యాపించడంతో పోలీసులపై రాళ్లు రువ్వారని అధికారులు తెలిపారు. ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. హన్సపురి ప్రాంతంలో రాత్రి 10.30 నుండి 11.30 గంటల మధ్య మరో ఘర్షణ జరిగింది. అల్లరిమూకలు పలు వాహనాలను తగులబెట్టారు. ఆ ప్రాంతంలో ఒక నివాసాన్ని, క్లినిక్‌ను కూడా ధ్వంసం చేశారు.

## భారత్ చైనా సంబంధాలపై మోదీ వ్యాఖ్యలు ప్రశంసనీయం



చైనా – భారత్ సంబంధాలు, పరస్పరం చర్చల విషయంలో భారత ప్రధాని మోదీ చేసిన సానుకూల వ్యాఖ్యలను చైనా స్వాగతించింది. అమెరికన్ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్ మాన్ కు ఇచ్చిన ఇంటర్ వ్యూలో మోదీ పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, గత అక్టోబర్ లో రష్యాలోని కజాన్ లో చైనా ప్రెసిడెంట్ జీ జిన్ నింగ్ తో జరిగిన సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు పడ్డాయని, అభివృద్ధికి వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందించిందని మోదీ వివరించారు. మోదీ ఉభయదేశాల సంబంధాలపై సానుకూలంగా వ్యక్తం చేసిన అభిప్రాయాల పై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. ఉభయ దేశాలు ముఖ్యమైన అంశాలపై అవగాహనతో సానుకూల ఫలితాలు సాధించాయని మావో నింగ్ పేర్కొన్నారు. ఉభయ దేశాల మధ్య 2000 సంవత్సరాలుగా చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయని, రెండు దేశాలు స్నేహపూర్వక సంబంధాలను ఇక ముందు కూడా కొనసాగిస్తాయని మావో నింగ్ స్పష్టం చేశారు. భారత చైనాలకు చెందిన 280 కోట్ల ప్రజల ప్రయోజనాలకు సన్నిహిత సంబంధాలు దోహదపడతాయని, ఉమ్మడి ఆకాంక్షలను నెరవేర్చడం కీలకం కాగలవన్నారు. ప్రపంచ శాంతికి అనుకూలమైన పరిస్థితికి తోడ్పడగలవని ఆమె అన్నారు. రెండు దేశాలు ఒకరి విజయానికి మరొకరు దోహదపడే భాగస్వాములుగా ఉండాలని మావో నింగ్ ఆకాంక్షించారు. 2020లో తూర్పు లద్దాక్ లో రెండు దేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత తలెత్తిన ఉద్రిక్తతలను తగ్గించడానికి చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో ఇటీవల జరిగిన చర్చల కారణంగా సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు తిరిగి ఏర్పడ్డాయని మోదీ అన్నారు. ఉభయ నాయకుల మధ్య చక్కటి అవగాహన అమలుకు చైనా 75వ వార్షికోత్సవం చక్కటి అవకాశం కాగలదని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ వివరించారు.

## తోబుట్టువులు, బంధువులు

### అంతా 'బహుజన్ సమాజ్' భాగస్తులే:



లక్నో: తన తోబుట్టువులు, బంధువులు అంతా 'బహుజన్ సమాజ్ 'భాగస్తులేనని ఆ పార్టీ చీఫ్ మాయావతి సోమవారం అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ 'ఎవరైనా సరే బహుజన్ సమాజ్(బిఎస్‌పి) కోసం పనిచేస్తే వారిని ప్రమోట్ చేస్తాను, ఇందులో బంధుత్వం ఏదీ అడ్డు రాదు' అన్నారు. 'నేను బతికి ఉన్నంత వరకు పార్టీని తోబుట్టువులు, బంధువులు బలహీనపరచడాన్ని ఆమోదించను. నా తోబుట్టువులు, బంధువులు కేవలం పార్టీ భాగస్తులే. ఆమె తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ అన్ని పదవుల నుంచి తప్పించడంతో, ఆమె తాజా వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. దేశవ్యాప్తంగా బిఎస్‌పి వ్యవహారాలు చూసుకునేందుకు మాయావతి తన సోదరుడు ఆనంద్ కుమార్, రామ్జీ గౌతమ్‌లను జాతీయ కోఆర్డినేటర్లుగా నియమించారు. ప్రధాని నరేంద్ర మోడీ గురించి మాట్లాడుతూ ఆమె 'ప్రధాని ఎప్పుడూ తాను పేదరికాన్ని అనుభవించానని చెప్పుకుంటారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

గాజా : ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గాజా పై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఓవైపు కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుండగా.. గాజా పై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో భీకర దాడులు చేయడంతో ఇప్పటివరకు కనీసం 200 మంది మఅతి చెందినట్లు సమాచారం. మరో 300 మంది వరకు గాయపడినట్లు గాజా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు తెలిపారు. " మా బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోంది. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల ఒప్పందం కొనసాగింపును తిరస్కరించింది. ఈ నేపథ్యంలోనే దాడులకు ఆదేశించాం. యుద్ధం లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోంది " అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ఉక్కు, అల్యూమినియం సుంకాలపై తగ్గేదే లే

తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిసుంకాలతో విరుచుకుపడుతున్నారు. తమ వ్యాపార భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25శాతామున్న సుంకాలను 50 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకున్నట్టు ఇటీవల ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ తమ వ్యాపార భాగస్వాములపై ఏప్రిల్ 2 నుంచి సుంకాలు విధిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని, ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గేదే లేదని చెప్పారు. సుంకాలపై ఏ దేశానికీ మినహాయింపులు కల్పించే ఉద్దేశం తమకు లేదని అమెరికా అధ్యక్షుడు స్పష్టం చేశారు. " ఏప్రిల్ 2 మన దేశానికి విముక్తి కలిగించే రోజు. ఇదివరకు అధికారంలో ఉన్న తెలివి తక్కువ అధ్యక్షులు తాము ఏమి చేస్తున్నామో కూడా తెలియకుండా మన సంపదను ఇతరులకు ఇస్తూ పోయారు. ప్రస్తుతం విధిస్తున్న సుంకాల ద్వారా అందులో కొంత భాగాన్ని తిరిగి పొందబోతున్నాము. ఇన్నాళ్లు వారు మన నుంచి వసూలు చేశారు. వాటన్నిటినీ తిరిగి వసూలు చేసుకోవడానికి ఆయా దేశాలపై అదనపు సుంకాలు విధిస్తున్నాం " అపి ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్టు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. కెనడా, మెక్సికోసహా ప్రపంచ దేశాలన్నింటికీ ఇది వర్తిస్తుందని తెలిపారు. దీనిపై తమ వాణిజ్య మంత్రికి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. మరిన్ని రంగాల్లోనూ సుంకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. వారు మన ఉత్పత్తులపై 150 శాతం సుంకాలు విధిస్తుంటే మనం ఏమీ విధించకపోవడం సరికాదుఅని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత సుంకాల అమలు ప్రకటనతో అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్య సంస్థల్లో ఆందోళన నెలకొంది.

# చక్కని ఆరోగ్యం



## వేడి నీరు ఆరోగ్యానికి మంచిదే!

వేడి నీరు తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను అందిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శరీరంలో విషపదార్థాలను తొలగించేందుకు వేడి నీరు ఎంతో మేలు చేస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గించి, రక్తప్రసరణ మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. కానీ ఎక్కువ వేడి నీరు తాగడం కొన్ని సమస్యలు కలిగించవచ్చు. వేడి నీరు తాగడం ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుంది. ఇది శరీరాన్ని శుభ్రపరచడంలో, జీవక్రియను వేగవంతం చేయడంలో, ఇతర ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. వేడి నీరు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. చల్లని నీరు వల్ల కడుపులో కొంచెం గడబిడ్లు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. కానీ వేడి నీరు ఆ సమస్యలను తగ్గిస్తుంది. దీని వల్ల శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పరిశోధనల ప్రకారం వేడి నీరు జీవక్రియను వేగవంతం చేస్తుంది. అది శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. కొంతమంది నిపుణుల మాటల ప్రకారం వేడి నీరు తాగితే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయట. దీంతో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. వేడి నీరు శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల రక్తనాళాలు విస్తరించి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వలన శరీర కండరాలు సడలిపోయి, శరీరంలో తగినంత రక్త ప్రసరణ ఉంటుంది. కండరాల నొప్పులు తగ్గడానికి వేడి నీరు మంచిదని అంటారు. వేడి నీరు తాగడం వల్ల శ్వాస సంబంధ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఊపిరితిత్తులలో సర్ది లేదా శ్లేష్మం ఉన్నప్పుడు వేడి నీరు తాగడం వల్ల అది త్వరగా బయటకు వస్తుంది. ఇది శ్వాసనాళాలను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల శరీరం నుండి మలినాలు, విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. గోరువెచ్చని నీరు మంచి డీటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. వేసవిలో వేడి నీరు తాగడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. చెమట వల్ల శరీరంలోని మలినాలు బయటకు వస్తాయి. ఇది చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. అలాగే వేడి నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కొంతవరకు శరీరాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే వేడి నీరు ఎక్కువగా తాగితే కొందరికి కొన్ని సమస్యలు రావచ్చు. చాలా వేడి నీరు తాగడం వల్ల కడుపులో మంట, అజీర్ణం, అల్సర్లు వంటి సమస్యలు కలగవచ్చు. అందుకే గోరువెచ్చని నీటిని తాగడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఎల్లప్పుడూ నీరసం, అలసట విపరీతంగా ఉంటున్నాయా..?

### అయితే ఇవే కారణాలు కావచ్చు..!

హైదరాబాద్ : మనం శారీరకంగా, మానసికంగా శ్రమిస్తే అలసటగా అనిపిస్తుంది. దీని కారణంగా నిద్ర వస్తుంది. నిస్సత్తుగా కూడా అనిపిస్తుంది. బాగా అలసట చెందితే నీరసం, ఆయాసం వస్తాయి. దీంతో శరీరం సహజంగానే విశ్రాంతి కోరుతుంది. అయితే ఎలాంటి శారీరక లేదా మానసిక శ్రమ చేయకపోయినా కొందరికి అలసటగా, నీరసంగా ఉంటుంది. ఇలాంటి వారికి ఉదయం నిద్ర లేచినప్పటి నుంచే ఈ విధంగా అనిపిస్తుంది. దీంతో ఏ పని చేయాలనిపించదు. అలాగే కాస్త పని చేసినా కూడా విపరీతంగా అలసట వస్తుంది. ఏమాత్రం శక్తి లేనట్లు ఫీలవుతారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందంటే.. పోషకాహార లోపాన్ని ఇందుకు కారణంగా చెప్పవచ్చు. రోజూ సరైన ఆహారం తీసుకుంటే ఈ సమస్య రాకుండా చూసుకోవచ్చు. పలు పోషకాలు లోపించడం వల్ల కూడా నిరంతరాయంగా అలసట, నీరసం కనిపిస్తాయి.



ఉదయం తినకపోవడం..

కొందరు ఉదయం ఎలాంటి ఆహారం తీసుకోరు. నేరుగా మధ్యాహ్నం భోజనం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా చేయడం అసలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే రోజులో మనకు కావల్సిన ముఖ్యమైన పోషకాలను అందించే ఆహారాన్ని ఉదయమే తీసుకోవాల్సి ఉంటుంది. ఇది మనకు శక్తిని, పోషకాలను రెండింటిని అందిస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయడం తప్పనిసరి. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరంలో త్వరగా శక్తి నిల్వలు ఖర్చవుతాయి. దీంతో రోజంతా నీరసంగా ఉంటారు. చిన్న పని చేసినా అలసట విపరీతంగా వస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ మానేయకూడదు. కచ్చితంగా ఏదో ఒక ఆహారం తినాలి.

అతిగా ఉపవాసం ఉండడం..

మధ్యాహ్నం చేసే భోజనం కాస్త ఎక్కువ తిన్నా ఫర్వాలేదు. మధ్యాహ్న భోజనంలో శక్తి, చురుకుదనం కోసం కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు ఉండేలా చూసుకోవాలి. మధ్యాహ్నం కొవ్వులను తక్కువగా తినాలి. అలాగే మనం యాక్టివ్‌గా ఉండాలన్నా, చురుగ్గా పనిచేయాలన్నా రోజూ తగినంత నీళ్లను తాగాల్సి ఉంటుంది. నీళ్లను సరిగ్గా తాగితే జీవక్రియలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించబడతాయి. దీంతో శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తుంది. మనకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట అనేవి ఉండవు. అలాగే వారంలో 1 రోజు ఉపవాసం చేయవచ్చు. కానీ మితిమీరిన ఉపవాసం మొదటికే మోసం వచ్చేలా చేస్తుంది. అతిగా ఉపవాసం చేయకూడదు.

ఐరన్ లోపించడం..

శరీరంలో తగినంత ఐరన్ లేకపోయినా కూడా నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. ఐరన్ తగ్గితే కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో సహజంగానే ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయి. ఇది నీరసం, అలసటను కలగజేస్తుంది. కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తుంటే ఐరన్ లోపం ఉందేమో చెక్ చేయించుకోవాలి. ఐరన్ లోపం ఉంటే డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు ఐరన్ ఉండే ఆహారాలను తినాలి. దీంతో నీరసం, అలసటకు చెక్ పెట్టవచ్చు. అలాగే ప్రోటీన్ల లోపం ఉన్నా, విటమిన్ సి లోపించినా కూడా చాలా మందికి అలసట, నీరసం వస్తుంటాయి. కనుక డాక్టర్‌ను కలిసి సరైన కారణాన్ని శోధించాలి. దీంతో సమస్య నుంచి బయట పడేందుకు అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా ఈ రెండు సమస్యలు ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో తీవ్ర అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడిన వారు అవుతారు.

## చియా సీడ్స్ వాటర్ తాగుతున్నారా..?

ఇది మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ సంగ్రహణ మందగిస్తుంది. దాంతో బ్లడ్ షుగర్ ఒకేసారి పెరగడం ఉండదు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌లో కీలకంగా ఉపయోగపడుతుంది. డయాబెటిస్ నియంత్రిస్తుంది. చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. నీళ్లలో చియా సీడ్స్ నానబెట్టడం వల్ల జెల్‌లా ఏర్పడుతుంది. ఇది మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ సంగ్రహణ మందగిస్తుంది. దాంతో బ్లడ్ షుగర్ ఒకేసారి పెరగడం ఉండదు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌లో కీలకంగా ఉపయోగపడుతుంది. డయాబెటిస్ నియంత్రిస్తుంది. చియా గింజలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి. చియా సీడ్స్‌లో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. అర్ధరాత్రి ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడాన్ని ఆపుతుంది. ఫలితంగా బరువు నియంత్రణకు దోహదం చేస్తుంది. చియా సీడ్స్‌లో ఫైబర్ అత్యధికంగా ఉంటుంది. దాంతో గట్ హెల్త్ మెరుగుపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపర్చి మలబద్ధకం సమస్య లేకుండా చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ సెరిటోనిన్, మెలానిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. ఫలితంగా మంచి నిద్ర పడుతుంది. చియా విత్తనాలు చిన్నవిగా ఉండవచ్చు, కానీ అవి పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యం నుండి ఎముకలను బలోపేతం చేయడం, రక్తంలో చక్కెర నిర్వహణ వరకు ప్రతిదానినీ మెరుగుపరుస్తాయి. చియా గింజలు ఖనిజాలకు గొప్ప మూలం.



ఇవి ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం ఉంటాయి. 25 గ్రాముల చియా విత్తనాలలో దాదాపు 158 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది, ఇది ఒక గ్లాసు పాలలో ఉన్నంత. చియా విత్తనాలలో పాలీ-అన్‌శాచురేటెడ్ కొవ్వు పదార్థాలు ఉంటాయి. ఇది కాకుండా, ఇందులో చాలా ఫైబర్ ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల దీన్ని తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చియా గింజలు, చియా పిండి కూడా అధిక రక్తపోటు ఉన్నవారిలో రక్తపోటును తగ్గిస్తాయి.

## ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడుతున్నారా..?



ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీని వాడకంతో పోషకాలు తగ్గిపోవడం, డయాబెటిస్, క్యాన్సర్ వంటి ప్రమాదాలు పెరగవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. కాబట్టి ఆరోగ్యకరమైన మార్గాలైన ప్రెషర్ కుక్కర్, మట్టి పాత్రల్లో బియ్యం వండటం ఉత్తమం. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకం చాలా మందికి సులభతరం అయింది. ముఖ్యంగా వంట గురించి పెద్దగా తెలియని వారు దీన్ని ఉపయోగించడం ద్వారా తేలికగా అన్నం వండుకోగలరు. తక్కువ సమయంలో బియ్యం సిద్ధం చేయాలనుకునే వారికి ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ ఒక సరైన ఎంపికగా భావించవచ్చు. కానీ దీని వాడకంపై అనేక సందేహాలు, అపోహలు ప్రజల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఆరోగ్య నిపుణులు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై ఏం చెబుతున్నారో తెలుసా..? వారు చెబుతున్న దాని ప్రకారం ఈ కుక్కర్‌లో వండిన బియ్యం తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యం ఉంది. డయాబెటిస్ ప్రమాదం పెరగడం, శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గిపోవడం వంటివి. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన బియ్యం తినడం శరీరానికి సరైన పోషణ అందించకపోవడంతోపాటు రోగ నిరోధక శక్తిని తగ్గించే అవకాశాలు ఉన్నాయి. రైస్ కుక్కర్‌లో బియ్యం వండేటప్పుడు కొన్ని ప్రమాదకరమైన రసాయనాలు విడుదల అవుతాయట. రైస్ కుక్కర్ తయారీలో వాడిన అల్యూమినియం పాత్రలు వంటకు పూర్తిగా సురక్షితం కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రసాయనాలతో కలసిన ఆహారం తినడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు రావడమే కాకుండా కాలక్రమంలో ఆరోగ్యానికి మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై మరొక ముఖ్యమైన ఆందోళన క్యాన్సర్ ప్రమాదం. ఈ కుక్కర్‌లో వండిన ఆహారాన్ని తరచుగా తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రైస్ కుక్కర్ వాడకం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బియ్యం రుచికరమైనదిగా అనిపించినప్పటికీ దీని ఆరోగ్యపరమైన ప్రభావాలు గణనీయంగా ఉంటాయి. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకంపై ఉన్న ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైస్ కుక్కర్‌కు బదులుగా ప్రెషర్ కుక్కర్ లేదా మట్టి పాత్రలను వాడటం ఆరోగ్యకరమైన మార్గం. ప్రెషర్ కుక్కర్‌లో వండిన బియ్యం త్వరగా సిద్ధం కావడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. అదే విధంగా మట్టి పాత్రలో బియ్యం వండితే అది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనుకూలంగా ఉంటుంది. తక్కువ నాణ్యత గల ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లను వాడితే మరింత హానికరమైన పరిస్థితులు ఏర్పడవచ్చు. దీన్ని తరచుగా వాడటం గుండెకు హానికరం కావచ్చని కూడా నిపుణులు చెబుతున్నారు. అందువల్ల వీలైనంత వరకు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ వాడకాన్ని తగ్గించడం మంచిదంటున్నారు. బియ్యం వండడానికి ఆరోగ్యకరమైన మార్గాలు

ఉపయోగించడం, ముఖ్యంగా ప్రెషర్ కుక్కర్ లేదా మట్టి పాత్రలను వాడటం ఉత్తమం.

## కీరదోస జ్యూస్‌తో శరీరంలో జరిగే మార్పులు..

హార్ట్ ఎటాక్‌లు కూడా మన దరిచేరవు. కీరదోసలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా అజీర్ణం,గ్యాస్, మలబద్ధకాన్ని పోగొడుతుంది. అదేవిధంగా కీరలోని విటమిన్ సి మన ఇమ్యూనిటీని కూడా బాగా పెంచుతుంది. వ్యాధులు మన దరి చేరకుండా ఉంటాయి. శరీరానికి ఎంతో రిలాక్సేషన్ ఇస్తుంది. దీంతో నిద్రలేమి సమస్యల నుంచి బయటపడొచ్చు. ఇందులోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. కీరదోస ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనితో ఎక్కువ సేపు ఆకలి కాకుండా ఉంటుంది. కీరదోసలోని పుష్కలమైన పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండటంతో రక్తపోటుతో బాధపడేవారికి ఇది చక్కని ఆహారం. రోజూ కప్పు కీరదోస రసం తాగితే మేని నిగారింపు సంతరించుకుంటుంది. కీరదోసలో విటమిన్- ఎ, సిలు పుష్కలంగా లభిస్తాయి. కీరదోస జ్యూస్ మంచి డిటాక్స్ డ్రింక్‌లా కూడా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం పరగడుపునే ఈ జ్యూస్ తాగితే శరీరంలోని వ్యర్థాలన్నీ సులభంగా బయటికి పోతాయి. శరీరం శుభ్రంగా మారుతుంది. అనేక వ్యాధుల నుంచి మనకు రక్షణగా ఉంటుంది. కీరదోస జ్యూస్ ప్రతిరోజు తాగడం వల్ల శరీరంలో ఉండే అధిక కొవ్వు కరుగుతుంది. బరువు కూడా తొందరగా తగ్గుతారు. పొట్ట భాగంలో ఉన్న కొవ్వు కూడా ఇట్టే కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఊబకాయులకు కీరదోస జ్యూస్ చాలా ఉపయోగకరం. కాబట్టి ప్రతిరోజు దీన్ని తీసుకుంటే మంచిది. అంతేకాకుండా వేసవి తాపాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ బారిన పడకుండా కాపాడుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. కీరదోసలో విటమిన్ కె అధికంగా ఉండటం వల్ల గాయాలు అయిన వెంటనే రక్తస్రావం కాకుండా రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. కీరదోసలోని మెగ్నీషియం నిద్రబాగా పట్టేలా చేస్తుంది. శరీరానికి ఎంతో రిలాక్సేషన్ ఇస్తుంది. దీంతో నిద్రలేమి సమస్యల నుంచి బయటపడొచ్చు. ఇందులోని పొటాషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

మన శరీరంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. దీని వల్ల మన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్‌లు కూడా మన దరిచేరవు. కీరదోసలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా అజీర్ణం,గ్యాస్, మలబద్ధకాన్ని పోగొడుతుంది. అదేవిధంగా కీరలోని విటమిన్ సి మన ఇమ్యూనిటీని కూడా బాగా పెంచుతుంది. వ్యాధులు మన దరి చేరకుండా ఉంటాయి.

## 30 నిమిషాలు నడక వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

శరీరం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే జిమ్‌లో గంటల తరబడి చెమటలు పట్టాల్సిన అవసరం లేదు.. అవును ప్రతిరోజూ అరగంటపాటు వాకింగ్ చేసినా కూడా మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నడక ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుందని చెబుతున్నారు. వాకింగ్ చేయడం ద్వారా అనేక అనారోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చు అంటున్నారు. నడక అనేక వ్యాధులను నివారించడంలో కూడా సహాయపడుతుంది. రోజూ కేవలం 30 నిమిషాల నడక ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసా? నేటి బిజీ లైఫ్‌లో కొందరు కనీసం ముప్పై నిమిషాలు కూడా నడవలేకపోవడం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యల బారీన పడుతున్నారు. రెగ్యులర్ వాకింగ్ చేయడం వల్ల ఆయా సమస్యలను సులభంగా, సమర్థవంతంగా పరిష్కారించుకోవచ్చు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేయడం వల్ల శరీరానికి, ముఖ్యంగా



గుండెకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. రోజూ కాసేపు వాకింగ్ చేస్తే ఎండార్ఫిన్ హార్మోన్ రిలీజ్ అవుతుంది. తద్వారా ఒత్తిడి, ఆందోళన దూరమవుతాయి. మంచి మూడ్ లభిస్తుంది. వాకింగ్ వల్ల శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. నడక ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో సహాయపడుతుంది. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. డయాబెటిక్ రోగులకు వాకింగ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ వాకింగ్ చేయడం వల్ల మంచి నిద్ర పడుతుంది. విశ్రాంతి బాగా లభించినట్లుగా అనిపిస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు రోజూ వాకింగ్ చేయడం మంచిది. వాకింగ్ రెగ్యులర్‌గా చేయడం ద్వారా దీర్ఘకాల అనారోగ్య సమస్యలు దూరం చేసుకోవచ్చు. డయాబెటిస్, స్ట్రోక్, కొన్ని రకాల క్యాన్సర్‌లు రాకుండా కాపాడుకోవచ్చు. ప్రతిరోజూ 30 నిమిషాలు వాకింగ్ చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడి, బాడీకి ఆక్సిజన్ రవాణా బాగా జరుగుతుంది. దీంతో అలసట దూరమవుతుంది. తక్షణ శక్తి లభిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజూ వాకింగ్ చేయడం మంచిది. దీనివల్ల కేలరీల ఖర్చు ఎక్కువగా జరుగుతుంది. దీంతో బరువు ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ అదుపులో ఉండాలంటే రోజూ వాకింగ్ చేయడం మంచిది. దీనివల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ కరిగిపోయి రక్తపోటు అదుపులోకి వస్తుంది.

# సినిమా



## 'కోర్ట్'ను కూడా యూనివర్స్‌గా మారుస్తారా?

తెలుగులో ఫ్రాంఛైజీ చిత్రాలకు ఊపు తెచ్చిన చిత్రం.. హిట్. నాని నిర్మాణంలో శైలేష్ కొలను రూపొందించిన 'హిట్: ది ఫస్ట్ కేస్' సక్సెస్ కావడంతో తర్వాత 'సెకండ్ కేస్' వచ్చింది. ఇప్పుడు నానినే హీరోగా 'హిట్–3' చేస్తున్నాడు. ఇదే స్టయిల్లో 'కోర్ట్' సినిమాను కూడా ఫ్రాంఛైజీగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.'కోర్ట్' మూవీని కూడా నానినే నిర్మించిన సంగతి తెలిసిందే. రామ్ జగదీష్ అనే కొత్త దర్శకుడు రూపొందించిన ఈ చిత్రం.. ఈ శుక్రవారమే విడుదలైన సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. పేరుకున్న చిన్న సినిమానే కానీ దీనికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ వీకెండ్లో హౌస్ ఫుల్ కలెక్షన్లతో సినిమా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్లో 'కోర్ట్'ను ఫ్రాంఛైజీగా మార్చడంపై నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కోర్ట్' సినిమా బాక్సాఫీస్ ఫ్లో చూస్తుంటే.. దీనికి సీక్వెల్ తీయాల్సిన అవసరం ఉందేమో అనిపిస్తోందని నాని అన్నాడు. 'కోర్ట్' ఇప్పుడు చిన్న సనిమానే కానీ.. సీక్వెల్ అనౌన్స్ చేస్తే మాత్రం అది పాన్ ఇండియా మూవీ అయిపోతుందని, పెద్ద రేంజికి చేరుకుంటుందని నాని అన్నాడు. 'కోర్ట్'ను కూడా 'హిట్' తరహాలోనే యూనివర్స్‌గా మారిస్తే బాగానే ఉంటుందని.. ఈ రెండు యూనివర్స్‌ల క్రాస్ ఓవర్ కూడా ప్లాన్ చేయొచ్చని.. దీన్ని తాను మైండ్‌లో పెట్టుకుంటానని నాని అన్నాడు.

## ఆ ఏడాదిలో పుష్ప 3 రిలీజ్ అని ప్రకటించేశారు

**కాని ఈ సినిమా ముందున్న సమస్యలు ఏంటంటే!**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. ఈ మూవీ బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. . ఏ మాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ కి ప్రతి ఒక్కరు ఫిదా అయ్యారు. క్రికెటర్స్ సైతం ఈ సినిమాలోని బన్నీ మేనరిజమ్స్ ఇమిటేట్ చేశారు. ఇక పుష్ప చిత్రం భారీ హిట్ కావడంతో పుష్ప2ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. గతేడాది రిలీజైన పుష్ప 2 ఏకంగా ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టి ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని మేకర్స్ హింట్ ఇచ్చారు. అయితే ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో అని అభిమానులు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమంలో పుష్ప 3 సినిమా గురించి నిర్మాత రవిశంకర్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని వెల్లడించాడు.ఇంత వరకు బాగానే ఉంది కాని బన్నీ సినిమా 2028కి రావాలంటే దీని ముందు కొన్ని సమస్యలు ఉన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో ఒక సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ సినిమా షూట్ పూర్తి చేసుకొని రిలీజ్ కావడానికి కనీసం ఏడాదైన పడుతుంది. అంటే అట్లీ బన్నీ సినిమా 2026 లోనే విడుదల అవుతుందని చెప్పాలి. ఇక త్రివిక్రమ్ కాంబినేషన్ లో చేసే భారీ మైథలాజికల్ సినిమా మేకింగ్ కు కనీసం రెండేళ్ల సమయం పట్టే అవకాశం ఉంది. అంటే 2028 లో ఆ సినిమా రావడానికి అవకాశం ఉంటుంది .ఒకవేళ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఫాస్ట్‌గా లాగించిన కూడా 2027 చివరకు ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా షూట్ అయిపోయాక పుష్ప 3 మొదలు పెట్టాలి. అంటే 2029 లో లేదంటే 2030లో పుష్ప 3 ని తెర మీద చూడాలి. అయితే అల్లు అర్జున్ మాత్రం ప్రస్తుతం మంచి జోష్ మీద ఉన్నారు. ముందు అయితే ఏదో ఒక సినిమాని ముందు రిలీజ్ చేయాలనే కసితో ఉన్నారు. ఆ తర్వాత త్రివిక్రమ్ సినిమా ముందు కానీ వెనుక కానీ వెళ్లే అవకాశం ఉంది. వేరే దర్శకులకి కూడా బన్నీ కమిటయ్యాడు. ఇవన్నీ దాటుకొని పుష్ప3 పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ అయితే బన్నీ రెడీ చేసుకోవాలి. సినీ విశ్లేషకుల ప్రకారం ఎలా చూసినా కూడా పుష్ప 3 సినిమా విడుదల కావడానికి 2030 అవుతుందని అంటున్నారు.






## ఛావా మరో రికార్డు

విడుదలై నెలరోజులు దాటుతున్నా ఛావా పరుగులు ఆగడం లేదు. వీక్ డేస్ లో నెమ్మదించినప్పటికీ వారాంతం వస్తే చాలు విక్కీ కౌశల్ మళ్ళీ పేట్రేగిపోతున్నాడు. దీని తర్వాత చెప్పుకోదగ్గ బాలీవుడ్ మూవీ రాకపోవడం వసూళ్ల పరంగా కలిసి వస్తోంది. ఇటీవలే రిలీజైన జాన్ అబ్రహం ది డిప్లమాట్ కు మంచి టాక్ వచ్చినా కూడా అది కలెక్షన్లుగా మారలేకపోతోంది. ఆలస్యంగా రిలీజైనప్పటికీ ఛావా తెలుగు వెర్షన్ పదిహేను కోట్లను దాటేయడం చిన్న విషయం కాదు. ఒకవేళ కోర్ట్ కనక దూకుడుగా లేకపోయి ఉంటే మరాఠా వీరుడు పాతిక కోట్లను టార్గెట్ చేసేవాడే. కానీ మిస్సయ్యే సూచనలు ఎక్కువగా ఉన్నాయి.తాజాగా ఛావా మరో మెయిలు రాయి అందుకుంది. నెట్ కలెక్షన్ల పరంగా ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ లో ఎనిమిదో స్థానానికి ఎగబాకింది. యానిమల్ (553 కోట్లు), జవాన్ (543 కోట్లు) ని దాటేసి ఛావా 555 కోట్లను అందుకుంది. ఇంకా ఫైనల్ రన్ కాలేదు కాబట్టి మరో వంద కోట్లకు పైగా అదనంగా తొడవ్వొచ్చని ఒక అంచనా. గ్రాస్ పరంగా చూసుకుంటే ఛావా 741 కోట్లతో చాలా స్ట్రాంగ్ గా ఉంది. ఓవర్సీస్ లోనూ 86 కోట్ల దాకా వసూలు చేయడం మరో రికార్డు. టాప్ 10లోకి ప్రవేశించిన ఛావా హీరో విక్కీ కౌశల్ కు తొలిసారి ఈ క్లబ్బులో చోటు సంపాదించి పెట్టింది. ఖాన్లు, కపూర్ల డామినేషన్ ని సవాల్ చేసే నెంబర్లు ఇచ్చింది. ఇక ఛావా ముందున్న నెక్స్ట్ టార్గెట్ వెయ్యి కోట్ల గ్రాస్. అదేమీ అసాధ్యం కాదు కానీ అలాని సులభము కాదు. ఇప్పటికే నెమ్మదించిన రన్ ని తిరిగి కొనసాగించాలంటే జనాన్ని మళ్ళీ థియేటర్లకు వచ్చేలా చేయాలి. ఒక వారం రోజులు అయ్యాక ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర్లో ఉన్నప్పుడు ఆఫర్లు ప్రకటించాలని నిర్మాతలు ఆలోచిస్తున్నారట.

## విజయ్ దేవరకొండ అన్నయ్యగా సత్యదేవ్ ?



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్ లో అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ప్యాన్ ఇండియా మూవీ కింగ్ డమ్ షూటింగ్ చివరి దశకు వస్తోంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దీన్ని తీర్చిదిద్దిన విధానం గురించి యూనిట్ చెబుతున్న లీకులు అంచనాలను అమాంతం పెంచేస్తున్నాయి. అవేంటనేది రిలీజ్ దగ్గర్లో ఉన్నప్పుడు చూసుకోవచ్చు కానీ ఒక ముఖ్యమైన అప్డేట్ ఆసక్తి రేపేలా ఉంది. ఇందులో సత్యదేవ్ ఓ కీలక పాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ఇన్ సైడ్ టాక్ ప్రకారం తను విజయ్ దేవరకొండకు అన్నయ్యగా నటించాడట. శ్రీలంక తెగలో నాయకుడిగా ఆ క్యారెక్టర్ పవర్ ఫుల్ గా ఉంటుందని సమాచారం.సత్యదేవ్ మీద నడిచే ట్విస్టు ద్వారా విజయ్ దేవరకొండ ఆ సామ్రాజ్యానికి రావడమనే ఎపిసోడ్ చాలా హై ఇంటెన్స్ తో ఉంటుందని అంటున్నారు. టీజర్ లో చూపించిన విజువల్స్ లో తనవాళ్లు విలన్ల రక్తదాహానికి బలైతే మిగిలిన తెగను కాపాడేందుకు వచ్చిన లీడర్ గా విజయ్ ఇంటెన్స్ వేరియేషన్స్ చూపించడం గమనించాం. ఒక భాగమా లేక రెండు భాగాలు ఉంటుందానేది నిర్మాణ సంస్థ సితార ఇంకా రివీల్ చేయలేదు. గతంలో నాగవంశీ చెప్పిన ప్రకారం సీక్వెల్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ షెడ్యూల్ కి షిఫ్ట్ అయిపోయిన కింగ్ డంకు అనిరుద్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నాడు. మే 30 విడుదల కాబోతున్న కింగ్ డమ్ ప్రమోషన్లు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో వాయిదా లేకుండా అన్ని ప్లానింగ్ ప్రకారం జరిగిపోతున్నాయి. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ హిస్టారికల్ డ్రామాలో శ్రీలంక ఎపిసోడ్లు టెర్రిఫిక్ గా వచ్చాయట.



## హంస కూడా ఈ వయ్యారి సొగసుకి దాసోహం..

### ఫ్యాబులస్ కేతిక..

కేతిక శర్మ ఒక భారతీయ చలనచిత్ర నటి, ఆమె ప్రధానంగా తెలు చిత్రాలలో కనిపిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసి ఫోటోలకు సోషల్ మీడియాలో తెగ లైక్స్ వస్తున్నయి. మీరు కూ వీటిని ఒక్కసారి చుడండి. కేతిక శర్మ ఒక భారతీయ చలనచి నటి, ఆమె ప్రధానంగా తెలుగు చిత్రాలలో కనిపిస్తుంది. తాజాగా ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకు సోషల్ మీడియాలో తెగ లై వస్తున్నయి. మీరు కూడా వీటిని ఒక్కసారి చుడండి. 24 డిసెంబ 1995న భారతదేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఓ హింద కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ కేతిక శర్మ. ఉత్తరప్రదే రాజధాని లక్నోలోని లా మార్టినియర్ బాలికల పాఠశాల స్కూలింగ్ విద్యను పూర్తిచేసింది ఈ ముద్దుగుమ్మ. ఢిల్లీ నగరం ఉన్న మిరాండా హౌస్, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో తన గ్రాడ్యుయేష పూర్తి చేసింది ఈ అందాల తార. చదువు పూర్తయ్యాక మోడలిం లో తన కెరీర్ ను ప్రారంభించింది ఈ వయ్యారి. పలు బ్రాం ప్రకటనల్లో కనిపించింది. తన డబ్స్‌మాష్ వీడియో క్లిప్‌ల కారణం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దింతో సోషల్ మీడి ఇన్ఫ్లుయెన్సర్ అయింది. 2021లో ఆకాష్ పూరికి జోడి రొమాంటిక్ అనే ఓ టాలీవుడ్ సినిమాతో చలనచిత్ర అరంగేట్ర చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత లక్ష్య, రంగ రంగ వైభవం అనే చిత్రాల్లో హీరోయిన్ గా చేసింది. అయితే ఈ రెండు చిత్రా ఆకట్టుకోలేకపోయాయి. పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ ప్రధా పాత్రల్లో వచ్చిన బ్రో సినిమాలో కథానాయకిగా కనిపించింది.దీని పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రస్తుతం శ్రీవిష్ణుకి జోడిగా చసింగ సినిమాలో నటిస్తుంది. అలాగే నితిన్ రాబిన్?హుడ్?లో స్పెష సాంగ్?లో అలరించనుంది.

# దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా..

-మొదటిపేజీ తరువాయి

మాదిగల సంఖ్యకు తగిన విధంగా రిజర్వేషన్లు రావడంలేదంటూ రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ ఎమ్మార్పీఎస్ ఓ ఉద్యమాన్ని చేపట్టింది. కొన్ని రాష్ట్రాలు వర్గీకరణను అమలుచేసే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ తర్వాత కోర్టు కేసుల కారణంగా అవి నిలిపివేయాల్సి వచ్చింది. తాజాగా న్యాయస్థాన తీర్పుతో చిక్కుముడి వీడినట్లైంది.

**ఏన్నో ఏళ్లుగా..**

ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నారంటూ 1970 సంవత్సరంలోనే ఉద్యమం మొదలై.. కాలక్రమేణా తీవ్రరూపం దాల్చింది. జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మాదిగల నుంచి వినిపించింది. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు తక్కువగా ఉన్నారనే డిమాండ్‌తో వర్గీకరణ ఉద్యమం ఊపందుకుంది. మాదిగల పోరాటంతో 1995లో ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మాదిగల వాదన నిజమేనంటూ 1996లో నివేదికను సమర్పించింది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని 1997 జూన్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరిస్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. దీనిని అసెంబ్లీ ఆమోదించగా రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.2004లో దీనిని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో చట్టానికి చుక్కు ఎదురైంది. ఎస్సీ కులల జాబితాలో జోక్యం, రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం రాష్ట్రప్రభుత్వాలు లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పడంతో అప్పటినుంచి ఈ



సమస్య పెండింగ్‌లో పడింది. 2024లో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడంతో వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చర్యలు చేపట్టాయి.

**తెలంగాణలో..**

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏక సభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసింది. ఎస్సీలో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్–1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్–2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. మెరుగైన ప్రయోజనం పొంది 33.963 శాతంగా ఉన్న 26 కులాలను గ్రూప్–3లో చేరుస్తూ వీరికి 5శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. వాస్తవానికి జనాభా ప్రాతిపాదికన తమకు 11 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ భవిష్యత్తులో తగాదాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించి బిల్లును ప్రవేశపెట్టగా అసెంబ్లీ ఆమోదించింది.

# బీసీ సంఘాలు అలా చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన..**

ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు.2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు. బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**చట్టబద్ధత కల్పించాలి..**

ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి..**

'మొదటి విడతలో కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. ఏ పరీక్షలోనైనా



మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు%ొ% జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. ఈ కులగణన పునాది లాంటిది.. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని అనుకునే వారి ట్రాప్‌లో పడకండి. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరే. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించండి. నేను మీకు మద్దతుగా నిలబడతా. గొర్రె కసాయిని నమ్మినట్లు బీసీ సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్దతు అడుగుతున్నారు. సర్వే చేసింది మేము , జనాభా లెక్కలు తేల్చింది మేము. కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**దళితులకు అండగా ఉంటాం..**

సుదీర్ఘమైన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇదని చెప్పారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 1960లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించిందని తెలిపారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగిందని అన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం..**

'మేం అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీంకోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశాం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. న్యాయని పుణులను సంప్రదించి వన్‌మెన్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. వన్‌మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించాం. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారు. 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం. రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా%ొ% ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది

హైదరాబాద్ : మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు బీసీ నేతలు సత్కరించారు. సీఎం మాట్లాడుతూ ఈ అభినందనలు నాకు కాదు ఈ అభినందనలు అందించాల్సింది రాహుల్ గాంధీ కని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులసర్వే నిర్వహించాం. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలి. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అందుకే రాష్ట్రంలో బీసీ కులసర్వే నిర్వహించుకున్నాం . అసెంబ్లీలో ఫిబ్రవరి 4 కు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4 ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నాం. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తరువాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్ లో కులసర్వే పూర్తి చేశాం. మొదటి విడతలో కులసర్వేలో పాల్గొనని వారికోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. పూర్తి పారదర్శకంగా కులసర్వేను పూర్తి చేశాం. ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం . జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు? జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసినవారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది.

## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు 'సుప్రీం' నోటీసులు..!



కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 2021లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని ఏపీ పిటిషన్ వేసింది.

తెలంగాణ జారీ చేసిన 34ని జీవోను రద్దు చేయాలని ఏపీ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణ, ఏపీ వేసిన పిటిషన్లను ఒకేసారి కేంద్ర ప్రభుత్వం మంగళవారం విచారించింది. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## ఇదేమి ప్రభుత్వం...

హైదరాబాద్ : అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామన్నారు. తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తుంది. టీజీఐఐసి 10 వేల కోట్లు, హెచ్ఎండియే ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎం డబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసి ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు.. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు.బీఆర్ఎస్ హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేం 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తామన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. యాసంగి సీజన్ సంబంధించి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు.

**పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం**

వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. మల్లన్న సాగర్ క్రింద పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టులలో నీళు ఉన్నా, పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయి.సిద్ధిపేట నియోజకవర్గంలో 43,363 మంది రైతులు ఉన్నారు. వారిలో 22,949 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. ఇంకా 20,514 మంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఇంకా 22 వేల మంది రైతులకు రైతు భరోసా రాలేదు. 39 కోట్లు రైతు భరోసా అందింది. రావాల్సింది 37 కోట్లు ఉంది.రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండియే భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది.మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. ప్రాజెక్టుల కింద పంటలు ఎండిపోతున్నాయి అంటే ఇది మా ప్రభుత్వ బాధ్యత అని నిన్నే నీటిపారుదల శాఖ అంగీకరించింది. అయితే దేవాదుల కింద వందల ఎకరాల పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టులలో నీళ్లు లేవు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి.మూడవ ప్రశ్న వరి ధాన్యం కొనుగోలు పై మా పల్లా రాజేశ్వర్ రెడ్డిది ఉండేది. వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పాలమూరు జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్‌లో నీళ్లు ఉన్నా, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది.స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? ప్రశ్నోత్తరాలు నిర్వహించడం తప్పనిసరి. ఒకవేళ జీరో అవర్ పెట్టకపోయినా, కచ్చితంగా క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీష్ రావు అన్నారు.


## అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనల తెలిపిన బీసీ ఎమ్మెల్యేలు బీసీ సంఘాల నేతలు



హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నాయకులు.. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన బీసీ నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు. ప్రభుత్వానికి బీసీ సంఘాల నుండి ధన్యవాదాలు తెలుపుతున్నారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా కుల గణన చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి సూచన మేరకు సర్వే లో పాల్గొననీ వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగింది. 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి స్థానిక సంస్థల ఎన్నికలు అప్పటి వరకు వాయిదా వేసుకోవడం చట్టాలు చేస్తూ ముందుకు తీసుకుపోవడానికి మీ అందరి ఆకాంక్షలకు అనుగుణంగా చేశా. సభ నాయకుడిగా ముఖ్యమంత్రి సభలో స్పష్టంగా చెప్పారు. భవిష్యత్ లో మీ స్ఫూర్తి పోరాటం ఒత్తిడిని కొనసాగించాలి. ఒక్క ఘట్టం ముగిసింది ఢిల్లీలో మరో ఘట్టం ఉంది. అన్ని రాజకీయ పార్టీలు సపోర్ట్ చేశాయి సుప్రీం కోర్టులో కూడా ఇబ్బందులు లేకుండా ప్రామాణికంగా సర్వే చేయడం జరిగింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎప్పటిపక్కపుడు పర్యవేక్షణ చేశారు. ఢిల్లి లో సాధించుకోవడానికి మీరు అందరూ గట్టిగా నిలబడాలి పొరపాటు ఉత్పన్నం కాకుండా మన గొంతు ఒక్కటిగా ఉండి ప్రభుత్వం మద్దతు ఉండాలి. బలహీన వర్గాల నాయకుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు.

## ప్రధానికి, రైల్వే మంత్రికి రేవంత్ లెటర్

-మొదటిపేజీ తరువాయి



చర్చించేందుకు ప్రధాని కలిసి ఒప్పించేందుకు రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోరారు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కూడా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఇటీవల తెలంగాణలో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌కు పొట్టి శ్రీరాముల పేరు పెట్టాలని అందులో పేర్కొన్నారు. కొత్త టెర్మినల్ కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే తెలుగు ప్రజల ఆత్మగౌరవం అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎప్పటి నుంచో తెలుగు యూనివర్శిటీకి ఉన్న పొట్టి శ్రీరాముల పేరును తెలంగాణ ప్రభుత్వం తొలగించింది. ఆ పేరు స్థానంలో సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టారు. దీనిపై అన్ని వైపుల నుంచి విమర్శలు రావడంతో కొత్తగా నిర్మించిన టెర్మినల్‌కు ఆ పేరు పెట్టాలని కేంద్రానికి సూచిస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.